Yuvatharam Telugu Daily
RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
The Voice of youth
Postal Regd.No. KNL/3-77(D)/2025-2027
తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, అనంతపురం | సంపుటి : 03 | సంచిక : 262, | పేజిలు : 08, | వెల రూ. 4 రూ/ | సోమవారం 20- 04 - 2026

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy,

విలేఖరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.
సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309



మరో 15 వేల టన్నుల శనగల కొనుగోలు

2లో



## ఎన్డీయేకు చీకటి రోజు.. వారికి తొలి ఓటమి

ఇది డీలిమిటేషన్, మహిళల హక్కుల కోసం తీసుకొచ్చిన బిల్లు కాదు

విపక్షాలన్నీ ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వాన్ని ఓడించాయి

ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయం

"బిల్లు ఆమోదం పొందినా.. పొందకపోయినా అది తమకు విజయమే

ఢిల్లీ: లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ స్పందించారు. మిగతా.. 2లో

## విపక్షాలు శిక్ష అనుభవించక తప్పదు ప్రధాని మోదీ



కోట్ల మంది మహిళలకు విపక్షాలు సమాధానం చెప్పాలి

రాబోయే రోజుల్లో ఆ పార్టీలు శిక్ష అనుభవించక తప్పదు"

పండుగ చేసుకుంటున్నారా?: కిరణ్ రిజిజు

డీలిమిటేషన్‌తో ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరగదని..

మహిళా రిజర్వేషన్ల విషయంలో తాము చిత్తశుద్ధితోనే వ్యవహరించాం



## దక్షిణ భారత్, చిన్న రాష్ట్రాలకు విపక్షాలు అన్యాయం చేశాయి

ఇప్పటివరకు ఆర్టికల్ 81 ప్రకారం రాష్ట్రాల మధ్య స్థానాల పంపిణీ ఫ్రీజ్‌లో ఉండేది

ఈ బిల్లులు లేకపోతే, 2026 జనగణన తర్వాత జనాభా ఆధారంగా మాత్రమే స్థానాలు నిర్ణయిస్తారు

అమరావతి: పునర్విభజన, రాజ్యాంగ సవరణ బిల్లులను అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు.. దక్షిణ భారతదేశం, ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేశాయని మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. ఇప్పటివరకు ఆర్టికల్ 81 ప్రకారం రాష్ట్రాల మధ్య స్థానాల పంపిణీ ఫ్రీజ్‌లో ఉండేదని వ్యాఖ్యానించారు. ఈ బిల్లులు లేకపోతే, 2026 జనగణన తర్వాత జనాభా ఆధారంగా మాత్రమే స్థానాలు నిర్ణయిస్తారన్న లోకేశ్.. దీంతో మంచి పనితీరు చూపిన రాష్ట్రాలు నష్టపోతాయన్నారు. ఇది ఫెడరల్ సమతుల్యతపై నేరుగా దాడి చేసినట్లేనన్నారు. ఈ నష్టం ప్రతిపక్ష పార్టీల వల్ల జరిగిందని లోకేశ్ విమర్శించారు.

# "మన భూమి, మన పంట, మన వంటకు చేయూత ఇవ్వండి

## అక్కడ తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా ఏర్పాట్లు చేస్తాం

- ★ జాతీయ రహదారుల వెంట 'తెలుగుదనం'
- ★ రైతు సొసైటీలకు ప్రతి జిల్లాలో ఐదెకరాలు లీజుకివ్వండి
- ★ సీఎంకు వివరించిన సేవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విజయ్‌రామ్
- ★ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను సీఎం చంద్రబాబుకు చూపిస్తున్న విజయ్‌రామ్, ఝాన్సీలక్ష్మీబాయి తదితరులు



అమరావతి: "మన భూమి, మన పంట, మన వంటకు చేయూత ఇవ్వండి. రైతు సొసైటీలకు జాతీయ రహదారుల వెంట ఐదెకరాలు లీజుపై కేటాయించండి. అక్కడ 'తెలుగుదనం' పేరుతో 600 రకాల ఆంధ్ర వంటకాలను పరిచయం చేస్తాం. అమ్మమ్మ, నానమ్మల చేతివంట రుచి చూపిస్తాం' మిగతా.. 2లో

## మహిళా బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు సీఎం రేవంత్ రెడ్డి




2లో

- మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారు
- మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసింది
- "మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి
- మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారు

## తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు ఈసీ కసరత్తు..

### మే నెలలోనే ఎన్నికలు?

- ★ మే నెలలోనే పోలింగ్ నిర్వహించేందుకు వేగంగా కసరత్తు
- ★ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు గ్రీన్ సిగ్నల్‌తో ముందుకు సాగుతున్న ప్రక్రియ




హైదరాబాద్: తెలంగాణలో మరోసారి ఎన్నికల వాతావరణం వేడెక్కింది. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇప్పుడు మండల, జిల్లా ప్రజాపరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కసరత్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఓటర్ల జాబితా తయారీకి మిగతా.. 2లో



2లో

## బుధవారమే డెడ్‌లైన్.. ఒప్పందం

### కుదరకుంటే మళ్లీ బాంబులు

ఢిల్లీ: అణు ఒప్పందం విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. వచ్చే బుధవారం లోపు ఒప్పందం ఖరారు కాకపోతే ఇరాన్‌పై మళ్లీ బాంబు దాడులు ప్రారంభిస్తామని ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. అయితే, ట్రంప్ వాదనలను ఇరాన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. అవన్నీ అబద్ధాలని కొట్టిపారేసింది.

## మహిళలకు ద్రోహం చేయడం జాతి విద్రోహమే



నిడదవోలు: తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు నిరసన ర్యాలీ చేపట్టాయి. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్రోహమంటూ నేతలు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ ర్యాలీలో కూటమి నేతలు మాధవ్, కందుల దుర్గేశ్, సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 'రిజర్వేషన్లు వస్తాయని మహిళలు ఆశపడ్డారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్, మిత్ర పక్షాలు మహిళా బిల్లును అడ్డుకున్నాయి. మహిళలకు ద్రోహం చేయడం జాతి విద్రోహం. మహిళలను గౌరవించి.. అన్ని రంగాల్లో ఆదరించడం మన సంస్కృతి. సంస్కృతి, సంప్రదాయాలకు భిన్నంగా ద్రోహం చేశారు. ఇది ప్రారంభం మాత్రమే. మహిళా లోకమంతా ఏకమైంది" "చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని విపక్షాలు ఆరోపించాయి. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్రం స్పష్టత ఇచ్చింది. మహిళల రిజర్వేషన్ల కోసం మూడు దశాబ్దాలుగా పోరాడుతున్నాం. పోరాడి సాధించుకునే సమయంలో అడ్డుకోవడం క్షమించరాని నేరం. విపక్ష పార్టీలు ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతాయి" అని చంద్రబాబు ధ్వజమెత్తారు.



## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయండి: సీఎం రేవంత్

- ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుంది

దిల్లీ: కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# భారతదేశ చరిత్రలో మరపురాని దినం

## జాతీయ విపత్తును నివారించిన రోజు

- ➤ అప్పుడే ప్రధాని మోదీకి లేఖ...
- ➤ అభివృద్ధిలో పాలుపంచుకున్న రాష్ట్రాలకు శిక్ష కాకూడదని...
- ➤ మహిళా రిజర్వేషన్లు ప్రజాస్వామ్యానికి నైతిక అవసరం
- ➤ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: లోక్‌సభలో రాజ్యాంగ సవరణ నల్ల బిల్లును ఓడించడానికి రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో ప్రతిపక్ష నాయకులంతా మిగతా.. 2లో

## లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు చుక్కెదురు... విపక్షాల తీరుపై చంద్రబాబు ఫైర్



- లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం లభించని వైనం
- అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230 ఓట్లు
- మూడింట రెండొంతుల మెజారిటీ రాకపోవడంతో వీగిపోయిన బిల్లు
- కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలే కారణమన్న సీఎం చంద్రబాబు
- ఇది మహిళలకు చేసిన ద్రోహమని వ్యాఖ్య

అమరావతి: చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే కీలక బిల్లును అడ్డుకోవడం మిగతా.. 2లో

## రష్యా చమురుపై అమెరికా యూటర్న్..
## మరో నెల రోజులు ఆంక్షలు ఎత్తివేసిన అగ్రరాజ్యం!

ఢిల్లీ: రష్యా నుంచి దిగుమతి చేసుకునే చమురుపై విధించిన ఆంక్షల విషయంలో అమెరికా ప్రభుత్వం అనూహ్యంగా తన నిర్ణయాన్ని మార్చుకుంది. ఆంక్షల నుంచి మినహాయింపును మరో నెల రోజుల పాటు పొడిగిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో భారత్ సహా పలు దేశాలకు భారీ ఊరట లభించింది. అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడి చమురు ధరలను అదుపు చేసేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ శుక్రవారం రాత్రి ఈమేరకు కొత్త లైసెన్స్‌ను జారీ చేసింది. దీని ప్రకారం, రష్యా చమురు, పెట్రోలియం ఉత్పత్తుల కొనుగోలుకు 2026 మే 16 వరకు అనుమతి లభించింది. అయితే, కేవలం రెండు రోజుల క్రితమే అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఈ మినహాయింపును పొడిగించే ప్రసక్తే లేదని స్పష్టం చేయడం గమనార్హం. ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వం పూర్తి భిన్నమైన నిర్ణయం తీసుకుంది. ఈ పొడిగింపు వల్ల భారతీయ రిఫైనరీలకు భారీ ఊరట లభించినట్లయింది. ఏప్రిల్ 17 నాటికి సముద్ర మార్గంలో రవాణాలో ఉన్న (లోడ్ అయిన) రష్యా చమురును ఎలాంటి ఆంక్షల భయం లేకుండా భారత్ ఇకపై దిగుమతి చేసుకోవచ్చు. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం, హర్మూజ్ జలసంధి వద్ద రవాణాకు అంతరాయాలు ఏర్పడటంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ ధరల ఒత్తిడిని తగ్గించి, మార్కెట్‌ను స్థిరీకరించేందుకే అమెరికా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

## అమెరికాకు యురేనియం ఇచ్చేది లేదు..
## తేల్చి చెప్పిన ఇరాన్

ఇరాన్: తమ వద్ద ఉన్న శుద్ధిచేసిన యురేనియంను ఏ దేశానికీ బదిలీ చేసే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ముఖ్యంగా అమెరికాకు యురేనియంను పంపే అంశం ఎన్నడూ తమ పరిశీలనలో కూడా లేదని తేల్చి చెప్పింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ ప్రభుత్వ టీవీ ఛానెల్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి చేసిన వ్యాఖ్యలపై బఘాయీ స్పష్టతనిచ్చారు. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలకు పూర్తిస్థాయిలో రాకపోకలు కొనసాగుతాయని చెప్పడం కొత్త దౌత్యపరమైన ఒప్పందంలో భాగం కాదని తెలిపారు. ఏప్రిల్ 8న అమెరికాతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మేరకే ఈ ప్రకటన చేశారని వివరించారు. ఈ ఒప్పందాన్ని లెబనాన్‌కు వర్తింపజేయడంలో అమెరికా విఫలమైందని ఇరాన్ ఆరోపించింది. హర్మూజ్ జలసంధిలో అమెరికా నావికా దళం దిగ్బంధనాన్ని కొనసాగిస్తే, తాము కూడా ప్రతిచర్యలు తీసుకుంటామని బఘాయీ హెచ్చరించారు. ఇరాన్‌పై సంయుక్త దాడుల నేపథ్యంలో ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్ ఈ జలసంధిలో ఇజ్రాయెల్, అమెరికా నౌకలపై ఆంక్షలు విధించింది. దీనికి ప్రతిగా ఇరాన్ ఓడరేవులకు వచ్చే నౌకలను అమెరికా అడ్డుకుంటోంది. ప్రస్తుతం పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో చర్చలు కొనసాగుతున్నాయని, ఇరాన్ ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా ఈ ప్రయత్నాలు సాగుతున్నాయని బఘాయీ తెలిపారు.

## పాత నోట్ల మార్పిడికి మరో ఛాన్స్..?
## వైరల్ వార్తలపై క్లారిటీ ఇచ్చిన పీఐబీ

ఢిల్లీ: 2016లో రద్దయిన పాత ₹500, ₹1000 నోట్లను మార్చుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మరో అవకాశం కల్పించిందంటూ సోషల్ మీడియాలో ఒక వార్త విస్తృతంగా ప్రచారమవుతోంది. అయితే, ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని కేంద్ర ప్రభుత్వ అధికారిక విభాగం ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) స్పష్టం చేసింది. ఇది పూర్తిగా నకిలీ వార్త అని, ప్రజలు ఇలాంటి వదంతులను నమ్మవద్దని హెచ్చరించింది. పాత నోట్ల మార్పిడికి సంబంధించి ఆర్బీఐ ఎలాంటి కొత్త మార్గదర్శకాలను విడుదల చేయలేదని పీఐబీ ఫ్యాక్ట్-చెక్ టీమ్ తేల్చిచెప్పింది. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న సందేశాలు, స్క్రీన్‌షాట్‌లు పూర్తిగా నకిలీవని పేర్కొంది. కరెన్సీకి సంబంధించిన ఏ సమాచారం కోసమైనా ఆర్బీఐ అధికారిక వెబ్‌సైట్‌ను మాత్రమే విశ్వసించాలని ప్రజలకు సూచించింది. ఇదే సమయంలో, ప్రస్తుతం చలామణిలో ఉన్న కొత్త ₹500 నోట్లను కూడా రద్దు చేయబోతున్నారనే మరో వదంతిని కూడా ప్రభుత్వం ఖండించింది. ఈ నోట్లు యథాతథంగా చెల్లుబాటులో ఉంటాయని, వాటిని రద్దు చేసే ప్రతిపాదనేదీ లేదని స్పష్టం చేసింది. ఇలాంటి ధ్రువీకరించని, తప్పుడు సమాచారాన్ని ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని పీఐబీ ప్రజలను కోరింది. వాస్తవానికి రద్దయిన పాత నోట్లకు ఇప్పుడు ఎలాంటి ఆర్థిక విలువ లేదు. వాటిని మార్చుకునే అవకాశం కూడా పూర్తిగా ముగిసిపోయింది.

## తెరిచినట్టా.. మూసినట్టా..
## హర్మూజ్ వద్ద గందరగోళం..

ఢిల్లీ: ప్రపంచ ఇంధన రవాణాకు జీవనాడిగా భావించే హర్మూజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తత, గందరగోళం నెలకొన్నాయి. ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో హర్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ శుక్రవారం ప్రకటించారు. లెబనాన్ లో కాల్పుల విరమణ అమలులో ఉన్నంత కాలం హర్మూజ్ తెరిచే ఉంటుందని, అన్ని దేశాల నౌకలు రాకపోకలు సాగించవచ్చని చెప్పారు. అయితే, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ (ఐఆర్ జీసీ) నిర్దేశించిన మార్గంలోనే నౌకలు రాకపోకలు సాగించాల్సి ఉంటుందని అరాఘ్చీ షరతు విధించారు. హర్మూజ్ తెరిచామంటూ ఇరాన్ మంత్రి చేసిన ప్రకటనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వాగతించారు. ఇందుకు ఇరాన్ కు ఆయన థ్యాంక్స్ కూడా చెప్పారు. అయితే, హర్మూజ్ జలసంధిపై అమెరికా నేవీ కొనసాగిస్తున్న బ్లాకేడ్ అలాగే ఉంటుందని చెప్పారు. నౌకల రాకపోకలపై తమ పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇదిలావుంచితే, హర్మూజ్ తెరిచామని ఇరాన్, అమెరికా ప్రకటించినా క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. కఠిన నిబంధనలు, ఇరు దేశాల మధ్య అపనమ్మకం కారణంగా వందలాది చమురు, సరకు రవాణా నౌకలు సముద్రంలోనే నిలిచిపోయాయి. కొన్ని రోజుల క్రితం ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో అంతర్జాతీయ ఒత్తిడి పెరిగింది. చర్చల అనంతరం మార్గాన్ని పునఃప్రారంభించేందుకు ఇరాన్ అంగీకరించింది. అయితే, ఈ మార్గంలో ప్రయాణించే ప్రతి నౌకను తమ రివల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్ జీసీ) క్షుణ్ణంగా తనిఖీ చేస్తామని షరతు విధించింది. ఈ తనిఖీల పేరుతో జరుగుతున్న జాప్యం, కఠిన వైఖరి నౌకాయాన సంస్థలను ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు, అమెరికా తన మిత్రదేశాల నౌకలకు రక్షణగా యుద్ధ నౌకలను రంగంలోకి దించింది. ఇరాన్ నిబంధనలను అమెరికా వ్యతిరేకిస్తుండటంతో ఇరు పక్షాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దీనికి తోడు, ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు బీమా కవరేజీ ఇచ్చేందుకు కంపెనీలు వెనుకాడుతున్నాయి. కొన్ని సంస్థలు ప్రీమియంలను భారీగా పెంచడంతో ఓడల యజమానులు ముందుకు సాగేందుకు సాహసించడం లేదు. 'మార్గం తెరిచామని ఇరాన్ చెబుతున్నా, క్షేత్రస్థాయిలో యుద్ధ వాతావరణం ఉంది. చిన్న పొరపాటు జరిగినా పరిస్థితి చేయి దాటిపోతుంది' అని ఓ ప్రముఖ షిప్పింగ్ ఏజెంట్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ చమురు రవాణాలో 20% వాటా ఉన్న ఈ జలసంధి వద్ద ప్రతిష్టంభన కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది.

## విపక్షాలు శిక్ష అనుభవించక
## తప్పదు ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. మహిళా బిల్లును వ్యతిరేకించి విపక్షాలు పెద్ద తప్పు చేశాయని అన్నారు. కేంద్ర కేబినెట్ సమావేశంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. "మహిళా బిల్లును వ్యతిరేకించి విపక్షాలు పెద్ద తప్పు చేశాయి. కోట్ల మంది మహిళలకు విపక్షాలు సమాధానం చెప్పాలి. రాబోయే రోజుల్లో ఆ పార్టీలు శిక్ష అనుభవించక తప్పదు" అని అన్నారు.

పండుగ చేసుకుంటున్నారా?: కిరణ్ రిజిజు

మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవడం ఘోరమని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కాంగ్రెస్‌తో పలుమార్లు సంప్రదింపులు జరిపాం. అయినా అడ్డుకున్నారు. మహిళా బిల్లును అడ్డుకుని పండుగ చేసుకోవడం దుర్మార్గం. ఈ బిల్లు ఎలా అప్రజాస్వామికమో రాహుల్ గాంధీ చెప్పాలి అని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మూడు రోజులపాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించిన కేంద్రం.. మహిళా రిజర్వేషన్లతో పాటు డీలిమిటేషన్ సంబంధిత మొత్తం మూడు బిల్లులను ప్రవేశపెట్టింది. అయితే శుక్రవారం సాయంత్రం రాజ్యాంగ సవరణ-131పై లోక్‌సభలో ఓటింగ్ జరగ్గా మెజారిటీ చేరుకోలేక ఆ బిల్లు వీగిపోయిన సంగతి తెలిసిందే. మహిళా రిజర్వేషన్లకు తాము ఏమాత్రం వ్యతిరేకం కాదని.. ఎన్డీయే ప్రభుత్వం రాజకీయానికి దిగిందని.. డీలిమిటేషన్ అంశాన్ని ఈ రిజర్వేషన్లతో ముడిపెట్టడంతోనే ఓడించామని విపక్షాలు చెబుతున్నాయి. అయితే డీలిమిటేషన్‌తో ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరగదని.. మహిళా రిజర్వేషన్ల విషయంలో తాము చిత్తశుద్ధితోనే వ్యవహరించామని ఇటు కేంద్రం అంటోంది.

## లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు చుక్కెదురు...
## విపక్షాల తీరుపై చంద్రబాబు ఫైర్

అమరావతి: చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే కీలక బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు చారిత్రక తప్పిదానికి పాల్పడ్డాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. ఇది కేవలం రాజకీయ దురుద్దేశం మాత్రమే కాదని, పార్లమెంటులో సమాన ప్రాతినిధ్యం ఆశిస్తున్న లక్షలాది మంది మహిళలకు చేసిన ద్రోహమని ఆయన అన్నారు. ఈ విషయాన్ని దేశం గుర్తుంచుకుంటుందని హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 131 రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. శుక్రవారం జరిగిన ఓటింగ్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. అయితే, రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల ప్రత్యేక మెజారిటీ అవసరం కాగా, ఆ మార్కును అందుకోకపోవడంతో బిల్లు వీగిపోయింది. 2029 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పరిణామంపై ఏపీ సీఎం చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ట్వీట్‌ను రీపోస్ట్ చేస్తూ, మహిళా సాధికారతకు అడ్డుపడిన ప్రతిపక్షాల వైఖరిని ఆయన తప్పుబట్టారు. వారి చర్యల వల్ల దేశం ఒక చారిత్రక అవకాశాన్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## మహిళా బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు

దిల్లీ: మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. "మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారు. మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలి" "మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదు" అని సీఎం రేవంత్ అన్నారు.

## తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ
## ఎన్నికలకు ఈసీ కసరత్తు..

మొదటి పేజి తరువాయి




ఇందులో భాగంగా ఓటర్ల జాబితా తయారీకి కీలక ఆదేశాలు జారీ చేసింది. పరిస్థితులు అనుకూలిస్తే మే నెలలోనే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాల కలెక్టర్లకు ఎన్నికల నిర్వహణపై ఎస్ఈసీ దిశానిర్దేశం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం 2025 జులై 10 నుంచి 2026 ఫిబ్రవరి 5 వరకు సవరించిన ఓటర్ల జాబితా ఆధారంగా ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. నియోజకవర్గాల వారీగా అదనపు ఓటర్లను గుర్తించి, వారిని సంబంధిత గ్రామ పంచాయతీలు, పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా వర్గీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ డేటాలో ఏవైనా లోపాలుంటే ఈ నెల 23వ తేదీలోగా నివేదించాలని, ఆ తర్వాత ముసాయిదా జాబితా విడుదల చేసి అభ్యంతరాలను స్వీకరిస్తామని ఎస్ఈసీ స్పష్టం చేసింది. అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. గతంలో 2019 మే నెలలో ఈ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. ప్రజాప్రతినిధుల పదవీకాలం గతేడాది జూన్‌తో ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. వాస్తవానికి గతేడాది సెప్టెంబరులోనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉన్నా, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో నెలకొన్న న్యాయపరమైన చిక్కులతో నిలిచిపోయింది. ఇటీవల హైకోర్టు అనుమతి ఇవ్వడంతో రిజర్వేషన్ల ఖరారు పూర్తి చేసి, ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, రాష్ట్రంలో పెరిగిన పట్టణీకరణ కారణంగా గతంతో పోలిస్తే స్థానాల సంఖ్యలో మార్పులు చోటుచేసుకున్నాయి. పలు గ్రామ పంచాయతీలు సమీప పురపాలికల్లో విలీనం కావడంతో ఈసారి 44 ఎంపీటీసీ, 4 జడ్పీటీసీ స్థానాలు తగ్గాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 566 జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని పంచాయతీరాజ్ శాఖ నివేదిక వెల్లడించింది. ఈ ఎన్నికలు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఇటీవల జరిగిన సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన అధికార కాంగ్రెస్ పార్టీ.. ఇదే ఊపును కొనసాగించాలని భావిస్తోంది. మరోవైపు తమ బలాన్ని నిరూపించుకోవాలని బీఆర్ఎస్, బీజేపీలు సైతం వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఓటర్ల జాబితా ఖరారైన వెంటనే బ్యాలెట్ బాక్సుల తయారీ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి పనులు ప్రారంభం కానున్నాయి.

## ఎన్డీయేకు చీకటి రోజు.. వారికి తొలి ఓటమి

మొదటి పేజి తరువాయి

ఇది డీలిమిటేషన్, మహిళల హక్కుల కోసం తీసుకొచ్చిన బిల్లు కాదన్నారు. విపక్షాలన్నీ ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వాన్ని ఓడించాయని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయమని పేర్కొన్నారు. ఎన్డీయేకు ఇది చీకటి రోజు అని, వారు తీసుకొచ్చిన బిల్లు తొలిసారిగా లోక్‌సభలో ఓడిపోయిందని విమర్శించారు. లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లుల విషయంలో ఫలితంతో సంబంధం లేకుండా తమకే ఘనత దక్కేలా అధికారపక్షం ఎత్తుగడ వేసిందని దుయ్యబట్టారు. "బిల్లు ఆమోదం పొందినా.. పొందకపోయినా అది తమకు విజయమేనని వారు విశ్వసించారు. మహిళల హక్కుల కోసం పోరాడేది తామేనని నమ్మించాలనుకున్నారు. కానీ అది అంత సులభం కాదు" అని ప్రియాంక అన్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపెట్టడాన్ని ఆమె ప్రశ్నించారు. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం పేరిట వ్యవస్థలపై ఏమాత్రం గౌరవం లేకుండా అధికారపక్షం వ్యవహరించిన తీరును ప్రతిపక్షాలు అడ్డుకున్నాయన్నారు. "ఇది ప్రభుత్వానికి ఎదురుదెబ్బ. ఆ కూటమి కుదుపునకు లోనయింది" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కేంద్రానికి సవాలు విసిరారు. "2023లో ఇప్పటికే ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ల బిల్లును తీసుకురండి. అందుకోసం సోమవారం పార్లమెంట్ సమావేశాలు నిర్వహించండి. దానికి మా పూర్తి మద్దతు తప్పకుండా ఉంటుంది. అప్పుడు తెలుస్తుంది.. మహిళా వ్యతిరేకులు ఎవరో" అని ప్రియాంక పేర్కొన్నారు.

## బుధవారమే డెడ్‌లైన్.. ఒప్పందం
## కుదరకుంటే మళ్లీ బాంబుల

మొదటి పేజి తరువాయి

హమాస్, హిజ్బుల్లా వంటి సంస్థలకు నిధులు ఆపడానికి, అణు కార్యక్రమాన్ని నిరవధికంగా నిలిపివేయడానికి ఇరాన్ అంగీకరించిందని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌లోని శుద్ధిచేసిన యురేనియం నిల్వలను కూడా అమెరికాకు తరలించడానికి ఒప్పుకుందని ఆయన ప్రకటించారు. ఒప్పందం పూర్తయ్యే వరకు ఇరాన్‌పై నావికాదళ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ ఘాటుగా స్పందించింది. అమెరికా అధ్యక్షుడు చెప్పిన ఏడు విషయాలూ అబద్ధాలేనని ఇరాన్ ప్రధాన రాయబారి మొహమ్మద్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. "శుద్ధిచేసిన యురేనియం మాకు ఇరాన్ గడ్డతో సమానం. దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అమెరికాకు తరలించే ప్రసక్తే లేదు" అని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పష్టం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న తాత్కాలిక కాల్పుల విరమణ మంగళవారంతో ముగియనుండగా, ట్రంప్ విధించిన బుధవారం గడువుతో ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తదుపరి చర్చలు పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## "మన భూమి, మన పంట,
## మన వంటకు చేయూత ఇవ్వండి

అమరావతి: "మన భూమి, మన పంట, మన వంటకు చేయూత ఇవ్వండి. రైతు సొసైటీలకు జాతీయ రహదారుల వెంట ఐదెకరాలు లీజుపై కేటాయించండి. అక్కడ 'తెలుగుదనం' పేరుతో 600 రకాల ఆంధ్ర వంటకాలను పరిచయం చేస్తాం. అమ్మమ్మ, నానమ్మల చేతివంట రుచి చూపిస్తాం' అని సేవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు విజయ్‌రామ్ పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైతుబజార్, శిల్పారామాల ఏర్పాటుతో మన వ్యవసాయం, మన సంస్కృతికి చంద్రబాబు ఎంతో చేయూత అందించారని, అదే తరహాలో 'తెలుగుదనం' వేదికల ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సుభాష్ పాలేకర్ వ్యవసాయ విధానాల్ని అందిపుచ్చుకోవాలని తొలిసారి సూచించింది చంద్రబాబే అని పేర్కొన్నారు. చిత్తూరుకు చెందిన ప్రవాసాంధ్రురాలు ఝాన్సీలక్ష్మీబాయి, విజయ్‌రామ్ గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తమ ప్రతిపాదనలు వివరించారు. తెలుగుదనం వేదికలతో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయానికి అవకాశం కల్పిస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మచిలీపట్నం సమీపంలోని తరకటూరు వ్యవసాయ క్షేత్రంలో పండించిన 35 రకాల ఉత్పత్తుల్ని చంద్రబాబుకు అందజేశారు. ఈ క్షేత్రాన్ని సందర్శిస్తానని సీఎం హామీ ఇచ్చారని విజయ్‌రామ్ తెలిపారు.

విశాఖలో మన వంటకు విశేష ఆదరణ

"విశాఖపట్నంలో రెండేళ్లపాటు 'భోజన పండగ' నిర్వహించి వివిధ రకాల వంటకాలను పరిచయం చేశాం. దీనికి విశేష స్పందన వచ్చింది. ఏప్రిల్ 1 నుంచి 5 వరకు 'సబల' పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి 50వేల మంది వచ్చారు. మన వంటల్ని ప్రజలు కోరుకుంటున్నారనేందుకు ఇదే నిదర్శనం" అని విజయ్‌రామ్ తెలిపారు. 'తెలుగుదనం' వేదికల ప్రణాళికలను వివరిస్తూ.. తెలుగువారికే ప్రత్యేకమైన సుమారు 600 వంటకాల తయారీని ఆ వేదికలపై నేర్పిస్తామన్నారు. 'ఏ కాలంలో ఏం తినాలో తెలియజేస్తాం. మిఠాయిలు, పచ్చళ్లు, ఎద్దు గానుగ నూనెల తయారీ, మట్టి బొమ్మలు, కుండలు చేయడం, బుట్టలు, తాటి మంచాల అల్లికపై శిక్షణ ఇస్తాం. జానపదాలు, తెలుగు పద్యాలు, మహనీయుల వీరగాథలు తెలుసుకునేలా వేదికలు తీర్చిదిద్దుతాం. గో ఆధారిత వ్యవసాయంపై నిరంతర శిక్షణ, వాన నీటి సంరక్షణ, దేశీయ విత్తన నిధి, దేశవాళీ ఆవుల పెంపకం, పాడి పరిశ్రమ నమూనాల్ని తెలియజేస్తాం' అని తెలిపారు.

ముఖ్య కార్యక్రమాలన్నీ అక్కడే

'జిల్లా పరిధిలో నిర్వహించే ముఖ్య కార్యక్రమాల్ని ఆ వేదికలపైనే చేసుకునేలా ఏర్పాట్లు చేస్తాం. పెళ్లి చూపులు, పర్యావరణహిత వివాహాలు, సీమంతాలు, ఉయ్యాల పండగలు, పుట్టినరోజు వేడుకలు, పదవీ విరమణ వేడుకలూ చేసుకోవచ్చు. ప్రతి జిల్లాలో వేదికను ఐఏఎస్ అధికారి పర్యవేక్షించేలా చూడాలి' అని విజయ్‌రామ్ వివరించారు.

## భారతదేశ చరిత్రలో మరపురాని దినం

హైదరాబాద్: లోక్‌సభలో రాజ్యాంగ సవరణ నల్ల బిల్లును ఓడించడానికి రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో ప్రతిపక్ష నాయకులంతా ఏకమై జాతీయ విపత్తును నివారించిన ఈ రోజు(శుక్రవారం).. భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే మరపురాని దినమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంటులో ఏకమైన ప్రజాస్వామ్య శక్తులకు, వివిధ పార్టీల నాయకులకు ఎక్స్‌లో ధన్యవాదాలు తెలిపారు. స్టాలిన్, మమతాబెనర్జీ, అఖిలేష్‌యాదవ్, శరద్‌పవార్, ఉద్ధవ్‌ఠాక్రే, లాలూప్రసాద్‌యాదవ్, హేమంత్‌సోరెన్, ఫరూఖ్‌అబ్దుల్లా, నవీన్‌పట్నాయక్, అరవింద్ కేజ్రీవాల్, కమ్యూనిస్టు పార్టీల నాయకులు ఈ పోరాటంలో ఐకమత్యంతో, సాహసంతో నిలిచారని ఆయన వివరించారు.

దక్షిణాదికి నష్టమని గొంతెత్తి...

నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో చేసిన ప్రతిపాదనలు ఆమోదయోగ్యం కాదని ఆది నుంచి భాజపా వైఖరిని రేవంత్‌రెడ్డి తప్పుపట్టిన సంగతి తెలిసిందే. లోక్‌సభ సీట్లను పెంచే పద్ధతి దక్షిణాది రాష్ట్రాలకు నష్టం చేస్తుందని, దీనికి వ్యతిరేకంగా నిలబడాలని తమిళనాడు, కర్ణాటక, ఏపీ ముఖ్యమంత్రులు ఎం.కె. స్టాలిన్, సిద్ధరామయ్య, చంద్రబాబుకు ముందే ఆయన లేఖలు రాశారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్, లోక్‌సభ సీట్ల పెంపు అనే మూడు వేర్వేరు అంశాలను కలిపి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆ లేఖలలో వివరించారు. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకునే రాష్ట్రాలు నష్టపోతూ, జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు లాభపడే పరిస్థితి వస్తుందని సీఎం చేసిన వాదన జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. అన్ని రాష్ట్రాలకు న్యాయం జరిగేలా హైబ్రిడ్ మోడల్‌ను పరిశీలించాలని, ఈ అంశంపై రాష్ట్రాలు ఐక్యంగా ముందుకు రావాలని కోరారు.

అప్పుడే ప్రధాని మోదీకీ లేఖ...

నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా జాతీయ స్థాయిలో విస్తృత చర్చలు జరపాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కూడా రేవంత్‌రెడ్డి ముందే లేఖ రాశారు. అన్ని రాజకీయ పార్టీలతో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని అందులో కోరారు. అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు, ఏకాభిప్రాయ సాధన ద్వారానే ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుపై ప్రభావం కలిగించే అంశమైనందున బాధ్యతతో అత్యవసరంగా ఈ లేఖ రాసినట్లు అప్పుడే తెలిపారు.

మహిళా రిజర్వేషన్లు ప్రజాస్వామ్యానికి నైతిక అవసరం

మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు ఇస్తుందని బిల్లులను ప్రవేశపెట్టడానికి ముందే సీఎం రేవంత్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లలో, అసెంబ్లీల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని కోరారు. మహిళల రాజకీయ సాధికారత కేవలం చట్టపరమైన మార్పు మాత్రమే కాదని, అది ప్రజాస్వామ్యానికి ఒక నైతిక అవసరమని చెప్పారు. జనాభా లేదా ప్రోరేటా పద్ధతిలో లోక్‌సభ సీట్ల పెంపు ప్రతిపాదనను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించబోవని ఆయన స్పష్టం చేశారు.

అభివృద్ధిలో పాలుపంచుకున్న రాష్ట్రాలకు శిక్ష కాకూడదని...

1970ల నుంచి రాష్ట్రాల వారీగా జనాభా నియంత్రణ అమలు జరిగిన తీరు భిన్నంగా ఉందని, రాష్ట్రాలకు ఆర్థిక సహకారం, సామాజిక, మానవ అభివృద్ధి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రోరేటా పద్ధతిలో సీట్లు పెంచితే దేశ సమాఖ్య వ్యవస్థలో సమతౌల్యం దెబ్బతింటుందని సీఎం రేవంత్ వాదించారు. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలు దశాబ్దాలుగా జనాభా స్థిరీకరణ, ఆరోగ్యం, మానవ అభివృద్ధి రంగాల్లో కృషి చేశాయని.. కానీ బిహార్, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఎక్కువ నిధులు పొందుతుంటే, తెలంగాణకు తక్కువ నిధులు వస్తున్నాయని, ఇది దక్షిణాది-ఉత్తరాది అసమానతకు సంకేతమని వివరించారు. నిధుల వివక్షకు అదనంగా ఇప్పుడు సీట్ల పెంపు కారణంగా రాజకీయంగా అన్యాయం జరుగుతుందని బిల్లులను వ్యతిరేకిస్తున్నట్లు ఆయన అప్పుడే తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా సహకరించినప్పటికీ, పార్లమెంట్‌లో వారి ప్రాధాన్యం తగ్గిపోతుందని, జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్న ఉత్తరాది, మధ్య ప్రాంత రాష్ట్రాలు లాభపడతాయని తెలిపారు. అభివృద్ధిలో పాలుపంచుకున్న రాష్ట్రాలకు శిక్ష పడుతుందని, జనాభా పెరిగిన రాష్ట్రాలకు ప్రోత్సాహకంగా ఉంటుందని ఇది అంకెల విషయం కాదని, దేశ సమగ్రత, సమానత్వం, న్యాయానికి సంబంధించిన ప్రాథమిక అంశమని ఆయన నొక్కిచెప్పారు.

## భాజపా నాటకాన్ని దేశ ప్రజలు చూశారు

హైదరాబాద్: మహిళా రిజర్వేషన్ల బిల్లు పేరుతో భాజపా ఆడిన నాటకాన్ని దేశ ప్రజలు చూశారని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. భారాస సహా అన్ని రాజకీయ పార్టీలు మహిళా రిజర్వేషన్లకు సానుకూలంగా ఉన్నప్పటికీ భాజపా రాజకీయాలతోనే వీగిపోయిందన్నారు. ఈ మేరకు కేటీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. "మహిళా బిల్లు వైఫల్యానికి భాజపానే కారణం. డీలిమిటేషన్ అంశాన్ని అనవసరంగా జోడించి క్లిష్టతరం చేయడంతోనే బిల్లు నిలిచిపోయింది. ప్రస్తుత 543 లోక్‌సభ స్థానాలతోనే రిజర్వేషన్లు అమలు చేయవచ్చు. కానీ రాజకీయ ప్రయోజనాల కోసం సమస్యలు సృష్టించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉందని అనేక పార్టీలు ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ అంశాన్ని పట్టించుకోకుండా కేంద్రం ముందుకు వెళ్లడంతో చారిత్రక అవకాశం కోల్పోయాం. డీలిమిటేషన్‌తో సంబంధం లేకుండా కొత్తగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావాలి' అని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ పునర్విభజన చట్టం ప్రకారం అసెంబ్లీ సీట్ల పెంపు రాష్ట్ర హక్కు అని అన్నారు. జమ్మూకశ్మీర్, అస్సాంలో సీట్ల పెంపు చేపట్టిన కేంద్రం... తెలంగాణ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు. 2028లోపు సీట్ల పెంపునకు ప్రత్యేక బిల్లు తీసుకురావాలన్నారు.

## 'రప్పా రప్పా నరకడం', 'రక్తాభిషేకాలు చేయడం' వారి సంస్కృతి

అమరావతి: 'జగన్ ఇంట్లో ఉంటే ఆయన ఇంటి వరకే నష్టం.. కానీ ఆయన రాజకీయాల్లో ఉంటే రాష్ట్రానికి నష్టం. వైకాపా నాయకులు పొట్టేళ్లను నరికి రక్తాభిషేకాలు చేస్తున్నారు, అధికారంలోకి వస్తే రప్పా రప్పా నరుకుతాం అని పోస్టర్లు పెడుతున్నారు. ఇదీ వాళ్ల సంస్కృతి' అని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. వైకాపా అరాచకాలు, దుర్మార్గాల్ని ప్రజలకు వివరించాలని సూచించారు. పనితీరు ప్రాతిపదికగా ఒక మండలాధ్యక్షురాలిని, క్లస్టర్ ఇన్‌ఛార్జిని పార్టీలో అత్యున్నతమైన పొలిట్‌బ్యూరోలోకి తీసుకున్నామని వివరించారు. 'కార్యకర్తే అధినేత' అన్న విధానానికి ఇదే నిదర్శనమన్నారు. 'పని చేసేవారికి గౌరవం, గుర్తింపు తప్పకుండా లభిస్తుంది. ఎన్నికలకు ముందు పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను మీరు ఇంటింటికీ తీసుకెళ్లారు. అధికారంలోకి వచ్చాక ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఆ హామీల్ని అమలు చేశాం. గతంలో కంటే రెట్టింపు సంక్షేమం అమలు చేస్తున్నాం. వీటికి కార్యకర్తలు ఓనర్‌షిప్ తీసుకోవాలి. ప్రభుత్వం ఏ పని చేసినా దాని ఫలితం పార్టీకే దక్కుతుంది' అని చంద్రబాబు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజామోదం ఉన్నవారికే టికెట్లు ఇచ్చామని గుర్తుచేశారు. ఐవీఆర్ఎస్ ద్వారా మీ అభిప్రాయం తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేశాం.. ఫలానా వాళ్లు గెలవరనుకుంటే నాకు సన్నిహితంగా ఉన్నా సరే టికెట్ ఇవ్వలేదని చంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని క్షేత్రస్థాయి నాయకత్వానికి చంద్రబాబు పిలుపునిచ్చారు. 'వివిధ సర్వేల ద్వారా ప్రజాప్రతినిధుల పనితీరు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు గురించి తెలుసుకుంటున్నాను. నాయకులు ప్రజలకు నష్టం కలిగించే పనులు చేసినా, కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గినా పార్టీకి నష్టం. బలమున్న నియోజకవర్గాన్ని అసమర్థ నాయకుడి చేతిలో పెడితే ఓటమి ఖాయం. మంచి నాయకుణ్ని బలహీన నియోజకవర్గానికి పంపిస్తే పార్టీ గెలుస్తుంది. కార్యకర్తలు నిత్య విద్యార్థుల్లా ఉండాలి. జీవితాంతం నేర్చుకోవాలి. శిక్షణలో నేర్చుకున్న అంశాల్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. కార్యకర్తల సంక్షేమం చూస్తాం: 'క్యాడర్‌ను పట్టించుకునే పార్టీ తెదేపా. అందుకే పార్టీ కోసం ప్రాణాలర్పించిన, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్యకర్తల పిల్లల్ని చదివిస్తున్నాం. వీలైనంత మంది కార్యకర్తల్ని ఈ-3 (ఎథిక్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్) ద్వారా ఆర్థికంగా పైకి తీసుకొస్తాం' అని చెప్పారు. 'రాష్ట్రమంతటా మే 15కే పంటలకు నీళ్లివ్వబోతున్నాం. జలధార కార్యక్రమంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక చేపట్టాం. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలి' అని సూచించారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన బాధితుల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. వాటిని పరిష్కరించాల్సిందిగా అధికారుల్ని ఆదేశించారు.

## 'ఇంతకు తెగిస్తారా?'.. నిర్మలపై మమత ఫైర్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ఎన్నికల సంగ్రామం అనూహ్య మలుపులు తిరుగుతూ మరింత వేడెక్కింది. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు రాజకీయ పార్టీలు వేస్తున్న ఎత్తుగడలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సాక్షాత్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (ఎంసీసీ) ఉల్లంఘించి, మహిళల బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసేలా వ్యవహరిస్తున్నారని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని (ఈసీఐ)డిమాండ్ చేయడం ఆసక్తికరంగా మారింది.

తాజాగా బీజేపీ నేతలు పంపిణీ చేసిన 'మాతృశక్తి గ్యారెంటీ కార్డుల' చుట్టూనే ఇప్పుడు కొత్త రాజకీయ వివాదం నడుస్తోంది. ఈ కార్డుల ద్వారా మహిళా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రూ.3,000 జమ చేస్తామని బీజేపీ పరోక్షంగా హామీ ఇస్తోంది. ఎన్నికల సమయంలో ఇలాంటి ఆర్థిక ప్రయోజనాలను ప్రకటించడాన్ని మమతా బెనర్జీ తప్పుబట్టారు. ఇది ప్రజాస్వామ్య నిబంధనలను అపహాస్యం చేస్తూ, ఓటర్లకు బహిరంగంగా లంచం ఇవ్వడమేనని ఆమె మండిపడ్డారు. పోలింగ్‌కు ముందే ఆదరాబాదరాగా కొత్త ఖాతాలు ఎందుకు తెరుస్తున్నారని, ఇదంతా మహిళా ఓటర్లను ప్రలోభపెట్టే ఓటు బ్యాంకు జిమ్మిక్కు మాత్రమేనని ఆమె ఆరోపించారు.

## మరో 15 వేల టన్నుల శనగల కొనుగోలు

ఏపీలో శనగ, మొక్కజొన్న పంట ఉత్పత్తులను అదనంగా కొనుగోలు చేసి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. విజయవాడ క్యాంప్ ఆఫీస్ నుంచి అచ్చెన్న.. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో శనివారం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. 'ఈ ఏడాది శనగ సాగు గణనీయంగా పెరిగి, 7.13లక్షల టన్నుల ఉత్పత్తి నమోదైంది. ఇప్పటివరకు 94,500 టన్నుల శనగల సేకరణ జరిగింది. మిగిలిన ఉత్పత్తిని కూడా కొనుగోలు చేసి, రైతుల్ని ఆదుకోవాలి. అందువల్ల శనగల కొనుగోలు లక్ష్యాన్ని 1,78,250 టన్నులకు పెంచాలి' అని విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్రమంత్రి స్పందించి, పీఎస్ఎస్ స్కీం కింద అదనంగా 15వేల టన్నుల కొనుగోలుకు అనుమతి ఇచ్చారు.

యువతరం న్యూస్ The Voice of youth

సోమవారం 20-04-2026

# నేడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి పిలుపు

ఉదయం 10 గంటలకు



అమడగూరు ఏప్రిల్ 19 ( యువతరం న్యూస్ ) : అమడగూరు మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ప్రాంతంలో ఉన్నటువంటి మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహం దగ్గర సోమవారం, అనగా ఈరోజు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, ప్రజా బాంధవుడు , నిత్య శ్రామికుడు, గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు సందర్భంగా ఈరోజు ఉదయం 10గంటల కు మండలంలోనీ ఎన్టీఆర్, విగ్రహం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొనుటకు మండలంలోనీ పార్టీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు,బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జిలు, తెలుగు యువత, మాజీ ప్రజా ప్రతినిధులు , గ్రామ కమిటీ అధ్యక్షులు, మండల కమిటీ అధ్యక్షులు , డీలర్లు, మహిళా అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, పాత్రికేయ సోదరులు, అభిమానులు, అందరు కలిసి పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలనీ కోరుతున్నాం.మండల కన్వీనర్ సింగల్ విండో అధ్యక్షులు ఓ.గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు

# చిన్నారి చిత్రంలో అగ్నిమాపక వీరుల మహోన్నత సేవలు విశాఖ బీచ్ రోడ్‌పై అవగాహన సందేశం



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 19 యువతరం న్యూస్ : విశాఖపట్నం బీచ్ రోడ్ శనివారం సాయంత్రం అగ్నిమాపక దళం వారోత్సవాల సందర్భంగా చైతన్య వేదికగా మారింది. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా పాల్గొని పలు సకట ప్రదర్శనలు, రక్షణ చర్యల డెమోలను ప్రారంభించారు. అగ్నిప్రమాదాల సమయంలో ఎలా స్పందించాలి, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి అనే విషయాలపై అవగాహన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఒక చిన్నారి ప్రతిభ అందరి దృష్టిని ఆకర్షించింది. విశాఖ అగ్నిమాపక దళంలో సేవలందిస్తున్న కర్రి సతీష్ గంగా భవాని దంపతుల కుమారుడు కర్రి నియాన్ష్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో మూడవ తరగతి చదువుతున్నాడు. అతను అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న విశిష్ట సేవలను ప్రతిబింబించేలా అద్భుతమైన చిత్రాన్ని గీశాడు. ఆ చిత్రంలో అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలను రక్షించే దృశ్యాలు జీవంతో కనిపించాయి. చిన్నారి ప్రతిభను చూసి అక్కడ ఉన్న అధికారులు, హోం మంత్రి సహా అందరూ ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భం ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇచ్చింది సేవాస్ఫూర్తి, సమాజ బాధ్యత వంటి విలువలు చిన్నప్పటి నుంచే పిల్లల్లో పెంపొందితే, భవిష్యత్తులో సమాజానికి మరింత మేలుకలుగుతుందని. అగ్నిమాపక దళం వారోత్సవాలు కేవలం ప్రదర్శనలకే పరిమితం కాకుండా, ప్రజల్లో భద్రతపై అవగాహన పెంచడమే ప్రధాన లక్ష్యం. విశాఖలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆ లక్ష్యాన్ని సార్థకం చేసింది. ముఖ్యంగా చిన్నారి నియాన్ష్ గీసిన చిత్రం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అగ్నిమాపక సిబ్బంది త్యాగాలను గుర్తు చేసింది. ఇలాంటి కార్యక్రమాలు ఒకవైపు ప్రజల్లో జాగ్రత్తలు పెంచుతూనే, మరోవైపు యువతలో సేవాభావాన్ని పెంపొందించే దిశగా మంచి అడుగు అని చెప్పవచ్చు.

# “జయహో నాయక” నినాదంతో బెంగుళూరులో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 19 యువతరం న్యూస్ : బెంగుళూరు టీడీపి ఫోరం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకలను బెంగుళూరులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. “జయహో నాయక” అనే నినాదంతో నిర్వహించిన ఈ వేడుకల్లో శాసనమండలి ప్రభుత్వ విప్ డాక్టర్ వేపాడ చిరంజీవిరావు గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి చంద్రబాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా.వేపాడ మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి, ముఖ్యంగా ఐటీ రంగానికి చంద్రబాబు గారు వేసిన పునాదులే నేడు లక్షలాది మంది తెలుగు యువతకు ఉపాధి కల్పిస్తున్నాయని కొనియాడారు. బెంగుళూరు వంటి నగరాల్లో స్థిరపడిన తెలుగు వారంతా ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ గారు, ఫోరం ప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల్లో ప్రజలకు భద్రత పాఠాలు






ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 19 యువతరం న్యూస్ : విశాఖపట్నం జిల్లాలో రాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20 వరకు వారం రోజుల పాటు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత పెంపొందించడం, ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం. ఈ వారోత్సవాల్లో ఆరవ రోజు సందర్భంగా సహాయక జిల్లా అగ్నిమాపక అధికారి ఎం. వరప్రసాద్ నాయకత్వంలో సూర్యబాగ్ అగ్నిమాపక కేంద్ర సిబ్బంది రాంనగర్ ప్రాంతంలోని అపోలో ఆసుపత్రిలో నమూనా ప్రదర్శన నిర్వహించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టాలి అనే అంశాలను ప్రత్యక్షంగా చూపిస్తూ ఆసుపత్రి సిబ్బందికి వివరించారు. ఈ ప్రదర్శనను చూసిన ప్రజలు ఆసక్తిగా గమనించి సూచనలు తెలుసుకున్నారు. ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు సమాచార కరపత్రాలను పంపిణీ చేశారు. రాంనగర్ పరిసర ప్రాంతాల్లో ఈ కరపత్రాలను పంచుతూ అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించిన ముఖ్య సూచనలు తెలియజేశారు. అదేవిధంగా నగరంలోని ఆసుపత్రుల్లో భద్రత అవగాహన పోస్టర్లు అతికించారు. ఈ కార్యక్రమాల ద్వారా అగ్ని ప్రమాదాలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని అధికారులు స్పష్టం చేశారు. ప్రజల సహకారం ఉంటేనే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. వారోత్సవాల సందర్భంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని ప్రాంతాల్లో కొనసాగనున్నట్లు అగ్నిమాపక శాఖ అధికారులు వెల్లడించారు.

# ఘనంగా ‘నాడీ సంబంధిత వ్యాధుల’ పై అవగాహన సదస్సు





ఉత్తరాంధ్ర ప్రతినిధి, ఏప్రిల్ 19యువతరం న్యూస్ : మాస్టర్ ఇ కె శతజయంతి మహోత్సవాలలో భాగంగా “వాకర్స్ హెల్త్ క్లబ్” ‘యూనివర్సల్ యూత్ వాకర్స్’ ఆధ్వర్యంలో మురళీనగర్ వైశాఖీ స్పోర్ట్స్ పార్క్ ప్రాంగాణంలో ఆదివారం నాడీ సంబంధిత వ్యాధులపై “అవగాహనా సదస్సు” ఘనంగా నిర్వహించారు. మాస్టర్ ఇ కె. జనకులం”వైశాఖీ స్పోర్ట్స్ పార్క్ ‘సౌజన్యంతో నిర్వహించిన ఈ సదస్సులో ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమీషనర్ డా.శంఖ బ్రత బాగ్చి పాల్గొని మాట్లాడుతూ పార్కిన్సన్స్ వ్యాధి ప్రాణాంతక మైనదని, తొలిదశలోనే గుర్తించి, తగిన చికిత్స పొందాలనన్నారు. ఆధునిక జీవన సరళీ విధానంలో మానసిక, ఒత్తిడులతో రక్తపోటు, మధుమేహం వంటి అనేక సమస్యలతో పాటుగా నాడీ సంబంధిత వ్యాదులైన (న్యూరో ప్రాబ్లెమ్స్ ) బ్రెయిన్ స్ట్రోక్, పెరాలసిస్, హార్ట్ ఎటాక్స్ కార్డియాక్ అరెస్ట్ లతో మృత్యువాత పాలవడమే గాకుండా మతిమరపులాంటి అనేక సమస్యలను నేటి మానవజాతి ఎదుర్కొంటుందని, నరాల బలహీనతలకు సంబంధిత అనేక వ్యాధుల గురించి సవివరంగా వివరించి సభికులను ఆశ్చర్యపరిచారు.

**భౌతిక మానసిక వ్యాయామాలే నాడీ వ్యవస్థకు దివ్య ఔషదాలు**

**విశిష్ఠ అతిధిగా పాల్గొన్న ప్రముఖ న్యూరోలాజిస్ట్ డా. కె .వెంకటేశ్వర్లు**

పవర్ ప్రెజెంటేషన్ చేస్తూ నాడీ వ్యవస్థ సక్రమంగా పనిచెయ్యడానికి, మానసిక ఒత్తిడిని జయించడానికి నిత్య వ్యాయామంగా నడకని మలచుకోవాలని, యోగ ధ్యానాదులను అభ్యసించడం ద్వారా నాడీ సంబంధిత వ్యాధులకు ఇవి దివ్యౌషదాలుగా ఉపకరిస్తాయని, అరవై ఏళ్ల వయసు పైబడిన కొందరిలో మాత్రమే నాడీ కణాలు మెదడను దెబ్బతీయడం జరుగుతుందని, ‘న్యూరోట్రాన్స్మిటర్’ డోపామైన్ తగ్గి పోవడం వలన వణుకుడు వ్యాధివస్తుందని,చేతులు,కాళ్ళు,దవడలలో వణుకు రావడం, కండరాల బిగదీయడం. పట్టేయడం, చేపట్టిన పనివేగంలో తగ్గుదల,స్నానం,తినడం వంటి అతి సాధారణ కార్యకలాపాలను కూడా ఆలస్యం చేస్తారని , నిరాశ నిస్పృహలు, భయము, వ్యక్తియొక్క మాటల్ని, చేతివ్రాతను కూడా దెబ్బతీయడం ఈ వ్యాధి యొక్క ప్రాధమిక లక్షణాలన్నారు. వైద్యులు సూచించిన మందులను వాడితే బాధితులు మామూలు జీవితాన్ని పొందవచ్చన్నారు. శ్రోతలు అడిగిన అనేక సందేహాలకు ఆయన నివృత్తి చేశారు. ఈ సదస్సులో గౌరవ అతిధిగా పాల్గొన్న వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ ఆర్ఆర్ఎస్ మహేష్ వాకర్స్ క్లబ్స్ లక్ష్యం, ధ్యేయం “ఆరోగ్యమే మహాభాగ్యమని”, ‘నడవండి – నడిపించండి’ తమ నినాదమని అన్నారు. గౌరవ అధ్యక్షునిగా పాల్గొన్న వైశాఖీ స్పోర్ట్స్ పార్క్ అధ్యక్షులు సనపల వరప్రసాద్ మాట్లాడుతూ సి హెచ్.శ్రీనివాస రాజు కుటుంబమంతా అందిస్తున్న నిస్వార్ధ సేవలు అభినందనీయమని,తండ్రి బాటలో నడుస్తూ అనేక సామాజిక సేవా చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్న వంశీ చింతలపాటి ఈనాటి యుతరానికి యూత్ ఐకాన్ ఎదిగారన్నారు. ‘వాకర్స్ హెల్త్ క్లబ్’ అధ్యక్షులు సి హెచ్. శ్రీనివాసరాజు మాట్లాడుతూ సకాలంలో స్పందించి, ఆపదలో ఉన్నవారిని ఆదుకొనే స్వభావాన్ని ప్రతి ఒక్కరూ మానవత్వంగా మలచు కోవాలని,వాకర్స్ క్లబ్స్ నిర్వహిస్తున్న అనేక ఉచిత వైద్య ,ఆరోగ్య అవగాహనా శిబిరాలలో ఎంతోమంది లబ్ది పొందుతున్నారని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నగరానికి చెందిన వివిద వాకర్స్ క్లబ్స్, పలు స్వచ్ఛంద, సామాజిక సేవా సంస్థల అధినేతలు, ప్రతినిధులు, 200 మందికి పైగా పాల్గొనగా వైశాఖీ స్పోర్ట్స్ పార్క్ కార్యదర్శి, పి ఎస్ ఎన్ రాజు, కార్యదర్శిమళ్ళ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నారా చంద్రబాబు పైనే మాత్రమే అభిమానం ఉంది

అందుకే ముందస్తుగానే పుట్టినరోజు కేక్ కటింగ్

కొన్ని దురదృష్టకర ఘటనల తర్వాత టీడీపీ కి దూరం

అన్న ఎన్టీఆర్ జయంతి రోజున భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా

తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి రామ్



ఉత్తరాంధ్ర ప్రతినిధి ఏప్రిల్ 19 యువతరం న్యూస్ : తెలుగుదేశం పార్టీ అంటే తనకు ఎంతగానో అభిమానం ఉండేదని.. ఇప్పుడు ఆ అభిమానం నారా చంద్రబాబు నాయుడు వరకే పరిమితం అయిందని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సంచలన వ్యాఖ్య చేశారు. చంద్రబాబు నాయుడు అంటే తనకు ఎంత అభిమానమో నిరూపించుకునేందుకు ఒక రోజు ముందస్తుగానే ఆయన పుట్టినరోజు వేడుక నిర్వహించినట్టు తెలిపారు. ఆదివారం ఉదయం విశాఖలోని హోటల్ మేఘాలయలో చంద్రబాబు నాయుడు పుట్టిన రోజును పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బి.వి.రామ్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు నాకు రాజకీయ గురువు, చివరి రక్తపు బొట్టు వరకు చంద్రబాబును అభిమానిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు వైసిపి అరాచక పాలనను ఎండగడుతూ తనదైన శైలిలో పోరాటాలు చేసినట్టు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ సమయంలో కూడా ఢిల్లీ స్థాయిలో చంద్రబాబు నాయుడుకు సంఘీభావంగా అనేక ప్రయత్నాలు చేసినట్టు ప్రస్తావించారు. కూటమిలో అంతర్భాగమైన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం పట్ల తాను ఎంతగానో సంతోషించినట్టు తెలిపారు. అయితే దురదృష్టకరమైన కొన్ని సంఘటనలు జరిగిన తర్వాత.. తెలుగుదేశం పార్టీకి దూరంగా ఉన్నాను అన్నారు. ఒకవైపు దురదృష్టకర ఘటనలకు బాధ్యులైన వారిపై తన పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అయినప్పటికీ చంద్రబాబు నాయుడు పై తనకు ఎంత మాత్రం అభిమానం తగ్గలేదని పేర్కొన్నారు. తన కుమార్తె ధన్వి పుట్టినరోజు సందర్భంగా చంద్రబాబు నాయుడు స్వయంగా కేక్ కట్ చేశారని బి.వి.రామ్ గుర్తు చేసుకున్నారు. తన రాజకీయ భవిష్యత్తు కార్యాచరణను.. అన్న దివంగత ఎన్ టీ రామారావు జయంతి రోజైన మే 28న ప్రకటిస్తానని స్పష్టం చేశారు.

**బొత్స ను పరామర్శిస్తే అనేక ప్రచారాలు**

ఇదిలా ఉండగా ఇటీవల వైసీపీ నేత బొత్స సత్యనారాయణను కలిసిన తర్వాత మీపై అనేక రకాల ప్రచారాలు జరుగుతున్నాయి కదా అని ఒక విలేఖరి ప్రశ్నిస్తే.. “బొత్స సత్యనారాయణ ఉత్తరాంధ్రలో మంచి నాయకుడని, అతని ఆరోగ్యం బాగలేకపోవడంతో పరామర్శించేందుకు వెళ్ళానని, తెలిపారు. కోన గురవయ్య యాదవ్ మాట్లాడుతూ.. గాజువాకలో అనేక అక్రమాలు కొనసాగుతున్నాయని.. ఆ అక్రమాలను సరిదిద్దుకోపోతే భవిష్యత్ లో టీడీపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, బేబీ దన్వి, ప్రొఫెసర్ పి.త్రినాథ్ రావు, సన్ మూర్తి, కే.వీరభద్రరావు, కంఠంనేని కృష్ణ సందీప్, ఎం.ఎస్.శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులంటే చంద్రబాబుకు చులకన

మా మత్స్యకారులకు అండగా నిలిచింది జగన్ మాత్రమే.

రూ 150 కోట్లతో హార్బర్ నిర్మాణం చేసింది వైసిపి హయాంలోనే.

మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్





ఉత్తరాంధ్రప్రతినిధి ఏప్రిల్ 19 యువతరం న్యూస్ : మత్స్యకారులను హీనంగా చూసే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ విమర్శించారు. ఆదివారం ఉదయం మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మ్యానిఫెస్టోలో మత్స్యకారులను ఎస్టీలో చేరుస్తామని చంద్రబాబు రాసుకుంటారని, కాని అమలు చేయరన్నారు. రాష్ట్రంలో ఎప్పుడైనా చంద్రబాబు ఒక్క జెట్టీ అయినా నిర్మించారా అని ప్రశ్నించారు. గంగవరంలో మత్స్యకారుల కోసం జెట్టీ కడతానని చెప్పి బాబు మోసం చేశారని ఆరోపించారు. సమస్యలు చంద్రబాబు దృష్టికి తీసుకు వెళితే మత్స్యకారుల తోలు తీస్తా అని హెచ్చరించారన్నారు. చంద్రబాబుని నమ్మి మోసపోయిన వారిలో మత్స్యకారులు కూడ ఉన్నారని తెలిపారు. పోర్టుల నిర్మాణానికి జగన్ శ్రీకారం చుట్టారని, 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మించిన వ్యక్తి వైఎస్ జగన్ మాత్రమే అన్నారు. కరోనా సంక్షోభం ఉన్న సమయంలో జువ్వలదిన్నెలో జగన్ అద్భుతమైన హార్బర్ నిర్మించారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను బాబు గాలికి వదిలేశారని, లోకేష్ వ్యవహారం బాబుని నాశనం చేస్తుందని ఆయన జోష్యం చెప్పారు. జువ్వలదిన్నెలో సగం డిఫెన్స్ అకాడమీకి ఇస్తున్నారని, క్విడ్ ప్రోకో ద్వారా మీకు ఎంత ముట్టిందని అడిగారు. చంద్రబాబు అధికారం ఉన్నప్పుడు హార్బర్ అభివృద్ధికి రూ. 15 కోట్లు గ్రాంట్ అడిగితే ఇవ్వలేదని, జగన్ అధికారంలోకి వచ్చి రూ.150 కోట్లు ఇచ్చారని గుర్తు చేశారు. 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తానని చెప్పి చంద్రబాబు మోసం చేశారన్నారు. వైజాగ్ ఫిషింగ్ హార్బర్ లో అగ్ని ప్రమాదం జరిగి బోట్లు కాలిపోతే గంటల వ్యవధిలో జగన్ పరిహారం ఇచ్చారన్నారు. 2029లో జగన్ అధికారంలోకి వస్తారని, మత్స్యకారులను ఆదుకుంటారని హామీ ఇచ్చారు. వైసీపీ మత్స్యకార నేత వాసుపల్లి జానకి రామ్ మాట్లాడుతూ పాకిస్తాన్ జైలులో ఉన్న మత్స్యకారులను జగన్ విడిపించారన్నారు. జువ్వలదిన్నె హార్బర్ ను ప్రైవేటుకు కట్టబెట్టే కుట్రలో లోకేష్ ఇన్సైడ్ ట్రేడింగ్ చేశారని ఆరోపించారు. రూ. 10 కోట్లు కూడా విలువ చేయలేని కంపెనీకి హార్బర్ ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలోని సముద్ర తీరాన్ని ప్రైవేట్ పరం చెయ్యాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. జువ్వలదిన్నె హార్బర్ ను మత్స్యకారుల కోసం జగన్ కట్టించారన్నారు. ఈ సమావేశంలో ఫిషింగ్ హార్బర్ మాజీ ప్రెసిడెంట్ వాసుపల్లి జానకి రామ్,మజీ కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండల రావు ,జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు,స్టేట్ పబ్లిసిటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్,స్టేట్ సంస్కృత విభాగం సెక్రెటరీ సాగర్, జిల్లా సెక్రటరీ బొడ్డు ఆనంద్,జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీ చోడిపల్లి శివ,సౌత్ మహిళా ప్రెసిడెంట్ వాసుపల్లి బంగారమ్మ,సౌత్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ చింతపల్లి లీల కృష్ణ,30 వార్డ్ మహిళా ప్రెసిడెంట్ సూరిని రాము,యూత్ ప్రెసిడెంట్ వేణు,చేపల రాజు,అచ్యుత్,గనగళ్ల కామేష్, తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా,మట్టి,మాఫియా రాజ్యమేలుతోంది







యదేచ్ఛగా మట్టి తరలింపు

పట్టించుకోని అధికారులు



ఆమడగూరు ఏప్రిల్ 19 ( యువతరం న్యూస్ ) : అమడగూరు మండలంలో ఇష్ట రాజ్యాంగ మట్టి మాఫియా చెరువులకు గండి, కొడుతున్న,జెసిబి లతో,మట్టిని తరలిస్తున్నారు మండల కేంద్రంలోని దేవరగుడి చెరువులో జెసిబి లతో పెద్దపెద్దగా గుంతలో పెట్టి మట్టిని ట్రాక్టర్లతో అక్రమంగా అధికారుల పర్మిషన్ లేకుండా నాయకులు అండదండలతో యదేచ్ఛగా మట్టిని చెరువుల నుండి తరలిపోతున్నాయి.రెవిన్యూ, ఇరిగేషన్, మైనింగ్ అండ్ జియాలజీ అధికారులు నుండి పర్మిషన్ తీసుకోకుండా అధికారుల నుండి పర్మిషన్ తీసుకోకుండా వ్యవహరించడం పట్ల ప్రజలు నుండి విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. అంతేకాకుండా చెరువు ఎస్సీ కాలనీకి మరియు బస్టాండ్ ప్రాంతానికి దగ్గరగా ఉండటంతో వర్షాలు ఎక్కువగా కుడిచి చెరువు నిండితే ప్రజలు పిల్లలు,దగ్గరగా ఉన్న చెరువుల దగ్గరకు వెళ్లే పడిపోవడం ప్రమాదలు,జరుగుతాయి అది తెలిసి కూడా చెరువులో ఎక్కువ లోతున జెసిబి లతో పెద్ద పెద్దగా గుంతలు పెట్టి ఊరికి దగ్గరగా ఉండటంవల్ల వర్షాలు కురిచి చెరువులు నిండితే ప్రమాదలు జరిగే అవకాశాలు ఉన్నాయి అవకాశాలు ఉన్నాయి అయినా కూడా అధికారులకు కూడా లెక్క చేయకుండా యదేచ్ఛగా జెసిబి లతో పెద్దపెద్దగా మట్టి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు ఇప్పటికైనా అధికారులు మేలుకొని, ప్రజలకు మేలు చేయాలని ప్రజల కోరుకుంటున్నారు

# శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి మనోధైర్యం



బంజారా భరోసా సమితి నుంచి రూ.10వేల ఆర్థిక సాయం

లింగాల ఏప్రిల్ 19 యువతరం న్యూస్: అనారోగ్యం తో కొర్ర నిరంజన్ సతీమణి కీర్తిశేషులు శక్రీబాయి పరమపదించిన వార్త గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ క్రమంలో బాధిత కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించిన బంజారా భరోసా సమితి సభ్యులు, మూడవ దినకర్మ సందర్భంగా ఆదివారం ప్రత్యేకంగా సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమితి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల నుంచి సేకరించిన విరాళ డబ్బులు రూ.10,000ను నిరంజన్ కి అందజేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ, ఇలాంటి దుర్ఘటనలు చోటుచేసుకున్నప్పుడు బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. కష్టకాలంలో పరస్పరం ఒకరికి ఒకరు తోడుగా నిలవడం ద్వారా సమాజంలో ఐక్యత పెరుగుతుందని, మానవత్వం నిలబెట్టుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. అంతేకాకుండా, శక్రీబాయి మరణం కుటుంబానికి తీరని లోటు అని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. నిరంజన్ కి మరియు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందించడానికి సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేతావత్ పటేల్ బద్రు నాయక్, ఆంగోతు బాలాజీ, శంకర్ రాథోడ్, కాట్రావత్ లక్ష్మణ్ నాయక్, నేనావత్ శంకర్ నాయక్, వడ్తయ్య రాజు నాయక్, కాట్రావత్ రాంజీ నాయక్, సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ బంజారా భరోసా సమితి సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు ఈ సహాయ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. కష్టసమయంలో ఒకరికొకరు అండగా నిలవడం ద్వారా సమాజంలో మానవత్వం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు.

# కలియుగ దైవం వెంకటేశ్వరునికి ప్రతి రోజు నైవేద్యం
# కుమ్మరి కుండ లోనే దేవుని నైవేద్యానికి శుభకార్యానికి కుమ్మరి కుండ అవసరం

ప్రవచన చక్రవర్తి చాగంటి కోటేశ్వరరావు ని కలిసిన శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుధాకర్ కుమ్మరి.





డోన్ ప్రతినిధి ఏప్రిల్ 19 యువతరం న్యూస్ : మన ఊరు మన గుడి మన భాద్యత కార్యక్రమం లో భాగంగా నంద్యాల పట్టణానికి వచ్చిన ప్రవచన చక్రవర్తి బ్రహ్మ చాగంటి కోటేశ్వరరావు నికలిసి నేటి సమాజం లో కుమ్మర కులవృత్తి ని కాపాడుకోనుటకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని హైందవ దర్మం లో మానవుని మనుగడలో కుమ్మరి కుండ యొక్క ప్రాముఖ్యతను మీ యొక్క ప్రవచనాలలో సందర్భానుసారంగ చెప్పవలసిందిగా కోరడమైనది.భగవంతునికి నైవేద్యం వండుటకు మరియు నైవేద్యం దేవునికి సమర్పించుటకు కుమ్మరి కుండ అవసరం గ్రామదేవతలకు బోనమ్ వండుటకు కుమ్మరి కుండ అవసరం కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వరునికి ప్రతి రోజు నైవేద్యం కుమ్మరి కుండలోనే సమర్పిస్తారు. మానవుని జీవన విధానంలో ప్రతి ఒక్కరు శుభ కార్యాలలో పెళ్లిళ్లకు కుమ్మరి కుండను మరియు అంత్యక్రియ లకు కుండల ను ఉపయోగిస్తారు.పూజా కార్యక్రమాలలో మట్టి ప్రమిదలు ఉపయోగిస్తారు. కుమ్మరి కుండ లో భోజనం తయారుచేసి తిన్నా మరియు మట్టికుండ నీరు తాగిన మానవుని ఆరోగ్యానికి చాలా మంచిది అని ఈ విషయం హిందు సమాజం ని తట్టి లేపుతున్న మీరు కుమ్మరి కుండ యొక్క ప్రాముఖ్యతను మీ ప్రవచనాలతో తెలియజేసిన యెడల సమాజం లో కుమ్మర కుల వృత్తి దారులకు తగిన గుర్తింపు మరియు మా జాతి యొక్క ఔందర్యం సమాజంలో మరింత కీర్తింప బడుతుంది అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుధాకర్ కుమ్మరి, నంద్యాల జిల్లా శాలివాహన సంక్షేమ సంఘము ప్రధాన కార్యదర్శి కే. బలరాముడు, గురునాథ్,మరియు సూర్యనారాయణ, తెలియజేశారు. అందుకు గురు వర్యులు స్పందిస్తు సమాజ హితం కోసం మీరు అభ్యర్థించిన మీ యొక్క కోరికను తప్పకుండ నా వంతు ప్రయత్నం నేను చేస్తారని తెలియజేశారు.

# రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంలో ఓడిపోయిన మోదీ రాజీనామా చేయాలి

కర్నూలు జిల్లా నీటి ప్రాజెక్టులు మొదలుపెట్టకపోతే త్వరలో డీసీసీ ఆమరణ దీక్ష.

నీటి ప్రాజెక్టులు కోసం కాంగ్రెస్ పోరాటం తీవ్రతం చేస్తాం.

అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ, అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కర్నూలు.



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19 యువతరం న్యూస్ : ఆలూరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా మండల అధ్యక్షులు పూలు రామాంజనేయులు ఏర్పాటు చేసిన పత్రికా సమెవశంలో స్థానిక నాయకులతో జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ మాట్లాడుతూ పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంలో ఓడిపోయిన మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డం పెట్టుకొని డెలిమిటేషన్ బిల్లు ఆమోదం పొందాలి అని చూశారు. రాహుల్ గాంధీ ఎంతో చాకచక్యంగా బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకోవడం చారిత్రక ఘట్టం అని అన్నారు. మన రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంది అని తెలిసి కూడా టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీ పార్టీలు మద్దతు తెలపడం విచారకరం అని అన్నారు. జనగణన, కులగణన చేసి మహిళా రిజర్వేషన్ మరియు డెలిమిటేషన్ బిల్లు చేయాలి అని, జనాభా తో పాటు జీఎస్డీపీ ను కూడా పరిగణలోకి తీసుకోవాలి అని కాంగ్రెస్ అగ్రనేతలు కోరిన అంశాన్ని తెలియజేశారు. కర్నూలు జిల్లా ప్రాజెక్టుల ఊసే లేకుండా మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం కు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరుపున అల్టిమేటం జారీ చేస్తున్నట్లు తెలిపారు కర్నూలు జిల్లా ప్రాజెక్టులు అయినా వేదవతి, గుండ్రేవుల వెంటనే మొదలు పెట్టకపోతే ఆమరణ దీక్ష చేపడతాం అని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ , పవన్ కళ్యాణ్ విజ్ఞతతో ఆలోచించి కర్నూలు జిల్లా గురించి ఆలోచన చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బోయ లక్ష్మన్న, ఖాదర్ భాష, వెంకట్ జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ్ లోవ రిజర్వాయర్ ను కాపాడుకుందాం

ఈ. ఏ. ఎస్ శర్మ పూర్వ కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి.



అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ యువతరం న్యూస్: అనకాపల్లి జిల్లా రావి కమతం మండలంలో కల్యాణ లోవ రిజర్వాయర్ పరిధిలో అక్రమంగా ఆక్రమణ చేస్తున్న వ్యక్తుల మీద, వారితో సహకరిస్తున్న అధికారుల మీద, ప్రభుత్వం వాల్టా చట్టం కింద, భారతీయ న్యాయ శాస్త్రం కింద కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ. ఎ .ఎస్ శర్మ పూర్వ కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి ఒక ప్రకటన ద్వారా తెలియపరిచారు. అనకాపల్లి జిల్లా రావి కమతం మండలంలో, కల్యాణ లోవ రిజర్వాయర్ ఆయకట్టు లో 5,000 ఎకరాలకు పైగా భూములకు సాగునీటి సౌకర్యం లభిస్తున్నది. గతంలో, కల్యాణలోవ పరివాహక ప్రాంతంలో, ఒత్తిళ్లకు లొంగి అధికారులు, మైనింగ్ లీజులు ఇవ్వడం జరిగింది. ఆ కారణంగా, ఆ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ రోజు నేను చూసిన వార్త ప్రకారం, కొంతమంది, కల్యాణ లోవ ఆయకట్టులో అక్రమంగా మట్టి వేసి, రిజర్వాయర్ ను పూడిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, ప్రజానిధులను ఖర్చు చేసి, సృష్టించిన జలాశయాలను కాపాడుకోవలసిన అవసరం ఉంది. జలాశయాలను పరిరక్షించే దిశలో, 2000 సంవత్సరం మే 1వ తారీఖున, అప్పటి టీడీపీ ప్రభుత్వం "నీరు మీరు" అనే పథకాన్ని ప్రారంభించిందని ప్రభుత్వానికి గుర్తు చేసారు. అక్రమంగా జలాశయాల పరిధిలో ఆక్రమణ చేయడం, రాష్ట్రంలో అమలులో ఉన్న వాల్టా చట్టాన్ని ఉల్లంఘించినట్లు అవుతుందని, అదేకాకుండా, అటువంటి ఆక్రమణ, భారతీయ న్యాయ శాస్త్రం లో 279 వ సెక్షన్ కింద నేరంగా పరిగణించ బడుతుందని ఆ విషయంలో సహకరించిన అధికారులు కూడా, సెక్షన్ 45 కింద నేరస్థులుగా పరిగణించ బడతారని ఆయన ఈ సందర్భంగా తెలియపరిచారు. కళ్యాణలోవ పరిధిలో ఆక్రమణ చేస్తున్న వారిమీద, వారితో సహకరిస్తున్న అధికారులమీద, ప్రభుత్వం తత్క్షణం చట్టపరంగా దర్యాప్తు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# అనకాపల్లి పట్టణంలో చలివేంద్రం ఏర్పాటు

ప్రారంభించిన కొణటాల



అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్20 యువతరం న్యూస్ : అనకాపల్లి పట్టణంలో వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి గ్రేటర్ విశాఖపట్నం నగర పాలక సంస్థ (జీవీఎంసీ) ఆధ్వర్యంలో పలు చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిని మాజీ మంత్రి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎండల నుంచి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, కొణతాల రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# పోలిపల్లి గ్రామంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ & నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు



విజయనగరం ప్రతినిది ఏప్రిల్ 19 యువతరం న్యూస్: భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ & నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి శ్రీ కర్రోతు బంగార్రాజు ఆదివారం తన ఇంటివద్ద ముఖ్యమంత్రి గారి ఆదేశానుసారం "ప్రజా దర్బార్"లి అనే కార్యక్రమాన్ని నిర్వహించి కార్యకర్తలు,ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.వినతులలో భూ సమస్యలు,సిసి రోడ్లు, కాలువలు, ఎలక్ట్రికల్, గత ప్రభుత్వంలో ఉపాధి కోల్పోయిన బాధితుల సమస్యలు గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యలు,గత ప్రభుత్వంలో రీ-సర్వే వలన జరిగిన పొరపాట్ల సమస్యలు దరఖాస్తులు వినతుల్లో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బంగార్రాజు గారు మాట్లాడుతూ " ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలనుసారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని.అలాగే వారి సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం: 21న ఫుట్‌బాల్, బాక్సింగ్ క్రీడా ఎంపికలు



విజయనగరం ప్రతినిది ఏప్రిల్ 19 యువతరం న్యూస్: ఈ నెల 21, 23, 24 తేదీల్లో జిల్లా స్థాయి ఫుట్‌బాల్, బాక్సింగ్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా అధికారిఎస్.వెంకటేశ్వరరావు ఆదివారం తెలిపారు.

**21 ఏప్రిల్:** ఫుట్‌బాల్ మహిళా 23 ఏప్రిల్: ఫుట్‌బాల్ పురుషులు 24 ఏప్రిల్: బాక్సింగ్ బాలబాలికలు కు విజయనగరం రాజీవ్ క్రీడా ప్రాంగణంలో పోటీలు జరుగుతాయి.ఆసక్తి గల క్రీడాకారులుhttps://sports.ap.gov.in లో రిజిస్ట్రేషన్ చేసుకొని ఉదయం 8 గంటలకు హాజరుకావాలి.

# నెల్లిమర్ల: 'అమ్మాయిలు శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి'



విజయనగరం ప్రతినిది ఏప్రిల్ 19 యువతరం న్యూస్: అమ్మాయిలంతా తమ సెల్ ఫోన్లలో తప్పనిసరిగా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని భోగాపురం రూరల్ సీఐ రామకృష్ణ సూచించారు.నెల్లిమర్ల మండలంలోని టెక్కలి ఓ యూనివర్సిటీలోవిద్యార్థులకు ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించారు. పోక్సో చట్టం గురించి, సోషల్ మీడియా వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ గణేష్ పాల్గొన్నారు.

# కొలనుభారతి దారిలో గేటు ఏర్పాటు







కొత్తపల్లి , ఏప్రిల్ 18 యువతరం న్యూస్: కొలనుభారతి క్షేత్రం దట్టమైన నల్లమల అడవిప్రాంతంలో (నల్లమల టైగర్ రిజర్వే సమీపం) ఉండడం వల్ల భద్రత దృష్ట్యా కొలనుభారతి వెళ్లేదారిలో అటవీశాఖ అధికారులు గేటు ఏర్పాటు చేశారు. కొలనుభారతి టైగర్ రిజర్వు ప్రాంతాల్లో ఉండడంతో వన్యప్రాణులకు సంరక్షణ సమీప నివాసాన్ని ఏర్పాటు చేసుకున్న శివపురం చెంచుగూడెం గిరిజనులకు హని తలెత్తకుండా ఏర్పాటుచేసినట్లు అటవీశాఖ అధికారులు ఎఫ్ డి ఓ కృష్ణకాంత్. సెక్షన్ ఆఫీసర్ జ్యోతి స్వరూప్ లు పేర్కొన్నారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆలయానికి చేరుకునేందుకు అనుమతి ఉంటుందన్నారు. సాయంత్రం 6 గంటల తర్వాత గెటుమూసేస్తామన్నారు. వన్యప్రాణులకు సంరక్షణ. జనాలకు అటవీమృగాల నుండి ఎటువంటి హాని కలగకుండా గేటు ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు. జలపాతం వద్దకు వెళ్లేందుకు అనుమతిలేదు! ఆటవీశాఖ అధికారుల సమాచారం ప్రకారం భద్రతకారణాల దృష్ట్యా ఆటవీశాఖ నిబంధనల వల్ల జలపాతం వద్దకు వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. ఈజలపాతాలు నల్లమల అడవిలో ఉండడం వల్ల వర్షాకాలంలో ప్రవాహం ఉన్నప్పుడు లేదా అడవిలో కృదామృగాలు సంచారం ఉన్నప్పుడు అటవీ అధికారులు పర్యాటకుల రక్షణ కోసం జలపాతంకు వెళ్లి మార్గాన్ని బారికేడ్లతో మూసివేశారు. క్షేత్రంలోని అమ్మవారి దర్శనానికి ఎటువంటి అభ్యంతరం ఉండదు కానీ లోపల వుండే జలపాతాల వద్దకు వెళ్లడం పూర్తిగా అటవీశాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని వారు సూచించారు.

# దొంగతనం కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

15 తులాల బంగారు, 65 తులాల వెండీ, ఒక బైక్కు స్వాధీనం

డీఎస్పీ భార్గవి వెల్లడి



పెద్దకడబూరు ఏప్రిల్ 19 (యువతరం న్యూస్ ప్రతినిధి) : పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో గత నెల మార్చి 28వ తారీఖు జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి భార్గవి పత్రికా విలేకరులకు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిందితుల వారి వద్ద నుంచి సుమారు 15 తులాల బంగారు, 65 తులాల వెండి ఆభరణాలు, ఒక బైక్కు స్వాధీనం చేసుకున్నారు. ఓ ఇంటి తాళాలు పగలగొట్టి బంగారం, వెండి ఆభరణాలు దొంగలించిన ఘటనపై కేసులో పోలీసులు, టెక్నికల్ ఆధారాలతో నిందితులను గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎస్సై పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దుఃఖంలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పిన నాయకులు

మాజీ సర్పంచ్ రవీందర్ చేతుల మీదుగా ఆర్థిక సాయం



నాగర్ కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 19 యువతరం న్యూస్ : అప్పాయిపల్లి గ్రామంలో మానవత్వం చాటుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఆదివారం గ్రామానికి చెందిన కడియాకారి రామోజీ మృతి పట్ల తీవ్ర విషాదం వ్యక్తం చేసిన స్థానిక నాయకులు, ఆయన కుటుంబాన్ని పరామర్శిస్తూ అన్ని విధాలుగా తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ రవీందర్ ఆధ్వర్యంలో "మన బాధ్యత" కార్యక్రమం కింద మృతుడి కుటుంబానికి సహాయం అందించారు. ఈ సందర్భంగా 25 కిలోల బియ్యం మరియు రూ.5,000 నగదును 2వ వార్డు సభ్యులు సునీత--శ్రీను చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, కుటుంబానికి మనోధైర్యం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ద్వారా గ్రామంలో ఐక్యతను చాటుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రావు, నిరంజన్, దేవోజీ, హరీష్, వార్డు సభ్యులు గోస్కె నరేష్, నెల్లికుదురు నరేష్, యాదగిరి, సలేశ్వరం, కాట్రాజ్ రాజు, వేముల రాంచందర్, ప్రసాద్, నవీన్, శశిధర్, అంగోత్, వేముల మల్లేష్, శంకర్, అశోక్, శేఖర్, పి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.గ్రామస్థులు ఈ సహాయ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగాలని అభిప్రాయపడ్డారు.

# అక్షయ తృతీయాలో బాల్య వివాహాలు చేయరాదు

ఉమామహేశ్వరం దేవాలయం లో భక్తులకు అవగాహన




నాగర్ కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 19 యువతరం న్యూస్: అక్షయ తృతీయ లో భాగంగా బాల్య వివాహాలు చేయరాదని ఆదివారం అచ్చంపేట మండల పరిధిలోని నడింపల్లి కేజీబీవీ పాఠశాలలో మరియు ఉమామహేశ్వర దేవాలయం దగ్గర భక్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యాక్సెస్ టు జస్టిస్ ప్రాజెక్టు లో భాగంగా కోనేరు ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీశైలం పాల్గొని మాట్లాడుతూ వేసవి సెలవుల సమయంలో విద్యార్థులు ఇంటి దగ్గరికి వెళ్లిన తర్వాత పిల్లలకు బాల్య వివాహాలు చేయాలని చాలామంది తల్లిదండ్రులు ఆలోచన చేస్తారు వాటికి మీరు నిరాకరించాలని వెంటనే 1098 కు కాల్ చేయాలని తెలియజేశారు. బాల్య వివాహాలు చేసుకోవడం ద్వారా వచ్చే నష్టాల గురించి వివరించారు. అదేవిధంగా ఉమామహేశ్వరం దేవాలయం దగ్గర భక్తులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. పూజారులు బ్రాహ్మణులు పాల్గొన్నారు. ఉమామహేశ్వర దేవాలయంలో బాల్యవివాహాలు చేయకుండా హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేశామని ఇక్కడ బాల్య వివాహాలు జరగవని తెలియజేశారు. భక్తులకు బాల్య వివాహాల వల్ల నష్టాల గురించి వివరించారు. బాల్య వివాహాల నిర్మూలన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం అచ్చంపేట చర్చిలో బాల్య వివాహాలు చేయరాదని అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 చట్ట ప్రకారం బాల్య వివాహంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కూడా శిక్ష కు బాధ్యులుగా అవుతారని అన్నారు. లక్ష రూపాయల జరిమానాలతో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిపిసి మల్లేష్. కోనేరు ఎస్ జి ఓ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు, మైలగని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్వీ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19 యువతరం న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్సీపీ) కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం కర్నూలులో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకుడికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని, నాయకుడి పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుండే ఎస్వీ మోహన్ రెడ్డి మరెన్నో విజయాలు సాధిస్తూ, ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాఫ్ట్వేర్ ఉద్యోగికి సన్మానం



పెద్దవడుగూరు ఏప్రిల్ 19 యువతరం న్యూస్: మండలంలోని మిడుతూరుకు చెందిన రైతు రామాంజులురెడ్డి, అంజలీదేవిల కుమారుడు ఉస్తేల మణికంఠరెడ్డి సాఫ్ట్వేర్ ఉద్యోగం సాధించడంతో ఎస్సీఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సాకేగోవిందు ఆదివారం సన్మానించారు. బిటెక్ పూర్తిచేసిన మణికంఠరెడ్డి హైదరాబాదులోని డెలయిట్ కంపెనీలో ఏడాదికి రూ.16లక్షలు చొప్పున వేతనం దక్కింది. దీంతో రైతుబిడ్డ ఇలా సాఫ్ట్వేర్ ఉద్యోగం సాధించడంతో గజరాంపల్లికి చెందిన ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమీటీ సభ్యుడు శాలువతో సన్మానించారు. అలాగే ఇతని అన్నకుమారుడు చరణేశ్వరరెడ్డి ఇంటర్లో 883 మార్కులు సాధించడంతో ఆవిద్యార్థిని కూడా సన్మానించారు.

## ఆళ్లగడ్డ నూతన డీఎస్పీగా శ్రీనివాసరావు బాధ్యతలు



ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 19 యువతరం న్యూస్: ఆళ్లగడ్డ నూతన డీఎస్పీ గా శ్రీనివాసరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరులో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా పనిచేస్తున్న ఆయన వారం క్రితం ఆళ్లగడ్డకు బదిలీ చేసిన విషయం విదితమే. ఆళ్లగడ్డలో బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. ఈవ్‌టీజింగ్, బెట్టింగ్, పేకాట తదితర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతలకు అందరూ సహకరించాలనికోరారు. అన్ని వర్గాల వారికి చట్టం ప్రకారం న్యాయం చేస్తానని తెలిపారు. డివిజన్ పరిధిలోని పోలీసుల సమస్యలను కూడా తెలుసుకొని పరిష్కరించే దిశగా తాను కృషి చేస్తానని ఆయన తెలిపారు. అంతకుముందు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, రమణ, నాగరాజు రావు, రాము ఎస్సైలు, రామిరెడ్డి, పీరయ్య, వర ప్రసాద్, జయప్ప గౌడు సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

## అనకాపల్లి పట్టణంలో చలివేంద్రం ఏర్పాటు


### చేసిన నగరపాలక సంస్థ:

### ముఖ్య అతిథిగా పాల్గొన్న కొణతాల:



అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ ఏప్రిల్ 20 అరుణభూమి న్యూస్: అనకాపల్లి పట్టణంలో వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి గ్రేటర్ విశాఖపట్నం నగర పాలక సంస్థ (జీవీఎంసీ) ఆధ్వర్యంలో పలు చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిని మాజీ మంత్రి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎండల నుంచి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, కొణతాల రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ గౌతు లచ్చన్న



రేపల్లె, ఏప్రిల్ 19, యువతరం న్యూస్: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, పేదల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా రేపల్లె పట్టణంలో ఆయన విగ్రహానికి మంత్రి అనగాని సత్యప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ రావు తదితర రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని మహనీయుడికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఉత్తరాంధ్ర నుంచి ఎగసిపడిన రాజకీయ కెరటంగా నిలిచిన లచ్చన్న గారు జీవితాంతం అణగారిన వర్గాల హక్కుల కోసం, రైతాంగ సంక్షేమం కోసం నిరంతరం పోరాడారని ఆయన సేవలు సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సర్దార్ బిరుదును పొందిన మహనీయులలో వల్లభభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే బిరుదుతో గుర్తింపు పొందిన ఏకైక నాయకుడిగా గౌతు లచ్చన్న గారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అనగాని కొనియాడారు. ఆయన ఆశయసాధనలో భాగంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పునరంకితమవుతోందని అంతే అనగాని తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్ వాష్ అండ్ గో' కార్యక్రమం







కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19 యువతరం న్యూస్ : కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కర్నూలు పోలీసులు వాహనాల డ్రైవర్లకు "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్‌ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు. జిల్లా లో ఆదోని, పత్తికోండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ లలోని నేషనల్ హైవేల లో లారీలు, ప్రవేట్ ట్రావెలింగ్ బస్సులు, ఆర్టీసి బస్సులు , కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరో వాహనాలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు. వాహనాలను అతి వేగంతో నడపకూడదని, రాంగ్ రూట్ లో వెళ్ళకూడదని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోకూడదనిన పోలీసు అధికారులు ఆయా వాహనాల డ్రైవర్లకు తెలియజేస్తున్నారు.




## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు




చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 19 యువతరం న్యూస్ :కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.



## రేపల్లెలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలి

### రేపల్లె న్యాయవాదుల సంక్షేమ సంఘం.

రేపల్లె, ఏప్రిల్ 19, యువతరం న్యూస్: రేపల్లెలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ రేపల్లె అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకా పూర్ణచంద్రరావు అధ్యక్షతన కార్యవర్గం, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథికి వినతి పత్రం సమర్పించారు. రేపల్లెకు 95 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన న్యాయ వ్యవస్థ ఉన్నదని, అనేక ప్రాముఖ్యమైన తీర్పులకు కేంద్రంగా నిలిచిందని న్యాయవాదులు పేర్కొన్నారు. జ్యుడీషియరీ జిల్లాల వికేంద్రీకరణ నేపథ్యంలో రేపల్లెలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు అత్యవసరమని వారు తెలిపారు. ఇటీవల భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అధినియం, భారతీయ నాగరిక సురక్ష సంహిత అమలులోకి రావడంతో, సబ్ కోర్టుల పరిధిలో ఉన్న అనేక క్రిమినల్ కేసులు జిల్లా & సెషన్స్ కోర్టులకు బదిలీ అయ్యాయని తెలిపారు. దీని వలన కక్షిదారులు అధిక వ్యయం, ప్రయాణ భారం ఎదుర్కొంటున్నారని, స్థానిక న్యాయవాదులకు కూడా పనిలో కొరత ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో 9 మండలాలు, ఒక పురపాలక సంఘం ఉండగా, ప్రస్తుతం బాపట్ల జిల్లాలోని వేమూరు, కొల్లూరు, చుండూరు, అమృతలూరు మండలాలు తెనాలి కోర్టు పరిధిలో కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితి జ్యుడీషియరీ వికేంద్రీకరణ లక్ష్యానికి విరుద్ధంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. రేపల్లెలో ఇప్పటికే కోర్టు హాలు, జడ్జి ఛాంబర్ వంటి మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయని, ప్రభుత్వానికి అదనపు వ్యయం లేకుండా కోర్టు ఏర్పాటు సాధ్యమని వివరించారు. పైగా, ఈ ప్రాంతాలకు సంబంధించిన వెయ్యికి పైగా కేసులు ప్రస్తుతం తెనాలి కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. కావున, రేపల్లెలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు మంత్రి అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ని వినతిపత్రం ద్వారా కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ రావు, న్యాయవాదులు దారం సాంబశివరావు, ఎం కృష్ణారామ్, ఎంవి సుబ్బారావు ఆళ్ల సూరిబాబు, జహంగీర్ బేగ్, ఉప్పాల శ్రీనివాసరావు, జి విజయ కుమారి, అనగాని శ్రీనివాసమూర్తి, కే సంజయ్, జి రామారావు, ఎండూరు రాజేష్, పి నాగాంజనేయులు, కొలుసు వీర రాఘవులు పాల్గొన్నారు



## గ్రామ స్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి కమిటీల ఏర్పాటు




శివారుతాండలో కాంగ్రెస్ నాయకత్వంలో కొత్త కమిటీ

నాగర్ కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 19 యువతరం న్యూస్ ; నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని శివారు తాండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడు బుచ్చిరాములు, మాజీ ఎంపీపీ రామనాథం, గ్రామ సర్పంచ్ సంతోష్, ఉప సర్పంచ్ రాజు సమక్షంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పి నవీన్‌ను ఎన్నుకోగా, గౌరవ అధ్యక్షుడిగా పి బాల్య నాయక్, ఉపాధ్యక్షులుగా కేశ్యా నాయక్, తులసిరం, ప్రధాన కార్యదర్శిగా పత్య నాయక్, కోశాధికారిగా జగన్ నాయక్, కార్యదర్శిగా జె జగదీష్, యూత్ కాంగ్రెస్ లీడర్‌గా చిన్న నాయక్, బిఎల్ఏ గా పి విజయ్ నాయక్ ను ఎంపిక చేశారు. కార్యవర్గ సభ్యులుగా ఈ వెంకట్రామ్, ఈ రమేష్, బి లక్ష్మన్, పి లక్ష్మన్, పి ఈశ్వర్, పి పత్య తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బుచ్చిరాములు మాట్లాడుతూ, పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి వచ్చేలా అందరూ ఐక్యంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లచ్చు నాయక్, కిరణ్, మంత్రియ నాయక్, గణేష్, ఈ. తులసిరామ్, కేశ్యా తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కొత్త కమిటీకి అభినందనలు తెలిపారు.

## మహిళా బిల్లును అడ్డుకున్న వారు చరిత్రహీనులు

### కర్నూల్ పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి నరవ శశిరేఖ



పెద్దకడబూరు ఏప్రిల్ 19 (యువతరం న్యూస్ ప్రతినిధి) : మహిళా బిల్లును అడ్డుకున్న వారు చరిత్రహీనులుగా మిగిలిపోతారు అని టిడిపి కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి నరవ శశిరేఖ మండి పడ్డారు. మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో ఆదివారం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ పార్లమెంటు లో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడము దేశ మహిళల ఆకాంక్షలకు విరుద్ధంము. మహిళలకు సమిచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు తీసుకువచ్చిన చారిత్రాత్మక బిల్లును అడ్డుకోవడమనేది కోట్లాది మహిళల న్యాయమైన హక్కును హరించడమే, దేశ రాజకీయ వ్యవస్థలో మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తున్న ఆవశ్యకతను విపక్షాలు అర్థం చేసుకోలేకపోయాయి.మహిళలు కేవలం ఓటర్లు మాత్రమే కాదు పాలనలో కీలక భాగస్వాములు, వారు గొంతుకను వినిపించి వేదికగా ఈ బిల్లు ఎంతో కీలకము అని ఆశ బావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వంలో మానవీయత ఏది?




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా ఆసరా పింఛన్‌దారుల అయోమయం ఇంకా తీరడం లేదు. మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టు పెంచి ఇస్తామన్న పింఛన్లకు ఇంతవరకు అతీగతీ లేదు. కనీసం గత ప్రభుత్వం అందించిన పింఛన్లనైనా సకాలంలో ఇవ్వకపోవడంతో పింఛన్‌దారులు అయోమయంలో కూరుకుపోతున్నారు. ఇదిలా ఉంటే, గత రెండేండ్లలో దివ్యాంగులకు సంబంధించి ప్రతి జిల్లాలో ఏడాదికి రెండు సదరన్ క్యాంపులను నిర్వహించింది. దివ్యాంగ ధృవీకరణ పత్రాలను వేల సంఖ్యలో జారీచేసింది. కానీ, అన్ని అర్హతలు సాధించి నూతనంగా ధృవీకరణ పత్రాలు పొందిన దివ్యాంగులు ఇప్పటివరకు తొలి పింఛన్ అందుకోలేదు. దీంతో దివ్యాంగులు సైతం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి వేసారిపోతున్నారు. సాధారణ ఎన్నికలు మళ్లీ వస్తే తప్ప తమ పింఛన్ దస్త్రాలు ముందుకు కదలవా అని దివ్యాంగులు ప్రశ్నిస్తున్నారు. నిత్యావసర వస్తువులు, మందుల ధరలు రోజురోజుకు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో అన్నిరకాల పింఛన్ల పెంపుదల అనివార్యమవుతున్నది. కానీ, ప్రభుత్వం ఈ విషయాన్ని కనీసం పట్టించుకోవడం లేదు. వీరి పరిస్థితి ఇలా ఉంటే, సర్వీస్ పెన్షన్‌దారుల విషయంలోనూ ప్రభుత్వం మందకొడిగానే వ్యవహరిస్తున్నది. 2024, ఏప్రిల్ నుంచి ఇవ్వాల్సిన వీరి బకాయిలను ప్రభుత్వం తన వద్దనే ఉంచుకున్నది. సర్వీస్, ఫ్యామిలీ పెన్షనర్ల బకాయిలు ఉదారంగా ఇచ్చేవి కాదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తెరగాలి. సర్వీసు పెన్షనర్లకు ప్రభుత్వం చెల్లించాల్సిన సొమ్ము వారు ఉద్యోగ కాలంలో పొదుపు, మదుపు చేసుకున్న సొమ్ము అని తెలుసుకోవాలి. ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు రూ.10 వేల కోట్ల వరకు పేరుకుపోయి ఉన్నాయి. అంటే, ఉద్యోగులు మదుపు చేసుకున్న సొమ్మును ప్రభుత్వం వాడేసుకొని ఉద్యోగుల భవితవ్యం, భద్రతను గాలికి వదిలేస్తున్నదనే విషయం స్పష్టమవుతున్నది. వృద్ధాప్య పింఛన్లు, సర్వీస్ పెన్షన్లు పొందుతున్నవారంతా 60 ఏండ్లు దాటినవారే. వీరిని అనారోగ్య సమస్యలు కూడా అలుముకుంటున్నాయి. వృద్ధాప్యంలో ఉన్న, నిస్సహాయ స్థితిలో ఉన్న వీరి సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకొని మానవీయ దృక్పథంతో స్పందించాలి. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశిద్దాం.

# మిరప మొక్కకు టమాటాలు.. వంకాయలు..
## ఎన్టీఆర్ జిల్లాలో వింత



మిరప మొక్కకు మిరప కాయలు మాత్రమే కాకుండా.. టమాటాలు, వంకాయలు కూడా కాస్తే ఎలా ఉంటుంది. మన పొరుగు రాష్ట్రమైన ఏపీలోని ఎన్టీఆర్ జిల్లాలో ఈ అద్భుతం జరిగింది. మిరప చెట్టుకు టమాటాలు, వంకాయలు కూడా కాస్తున్నాయి. ఇప్పుడు ఈ వింత మొక్క ఆంధ్రాలో హాట్ టాపిక్‌గా మారింది. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తక్కెళ్లపాడుకు చెందిన రైతులు ముత్యాల రజిత రమేశ్ తన పొలంలో మిరప పంట సాగు చేస్తున్నాడు. అయితే రమేశ్ పొలంలోని ఓ మిరప మొక్కకు టమాటలు, వంకాయలు కూడా కాయడం చూసి ఆశ్చర్యపోయాడు. ఇది చూసిన పక్క పొలాల రైతులు కూడా అవాక్కయ్యారు. దీని గురించి మాట్లాడుకుంటూ ఉండటంతో ఆ నోటా ఈ నోటా ఈ విషయం చుట్టుపక్కల గ్రామాల వారికి తెలిసింది. దీంతో అందరూ ఈ అరుదైన మొక్కలను చూసేందుకు జనాలు రమేశ్ పొలానికి తరలివస్తున్నారు. కొంతమంది అయితే ఈ మొక్క వీడియోను తీసి సోషల్‌మీడియాలో కూడా పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వింత మొక్కపై జగ్గయ్యపేట డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి బాలాజీ స్పందించారు. ఒక్కే మొక్కకు మూడు రకాల కాయలు కాయడం వెనుక జన్యుపరమైన మార్పులే కారణం అయ్యి ఉంటుందని తెలిపారు. మిరప, టమాట, వంకాయ ఈ మూడు కూడా సొలనేసి అనే వృక్ష కుటుంబానికి చెందినవని.. అందువల్ల కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఇలాంటి మార్పులు సంభవించే అవకాశం ఉంటుందని వివరించారు.

# భయపెడుతున్న బర్నౌట్!



కార్పొరేట్ ప్రపంచాన్ని బర్నౌట్ భయపెడుతున్నది. కార్యాలయాలు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఇదీ ఒకటిగా మారింది. దాదాపు అన్ని రంగాల్లోని ఉద్యోగుల్లో.. ఒత్తిడి పెరిగిపోయి, ఓపిక నశించి అసహనంలో కూరుకుపోయి ఆవేశానికి గురవుతున్నారు. ముఖ్యంగా.. జెన్-జీ, మిలీనియల్స్‌లో బర్నౌట్ ఎక్కువగా కనిపిస్తున్నది. ఫలితంగా, ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. లక్షల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నది. మొన్నటి దాకా చిన్న సమస్యగా ఉన్న బర్నౌట్.. 2025లో రికార్డు స్థాయికి చేరుకుంది. ది ఇంటర్వ్యూ గైస్ ఇటీవల ఓ పరిశోధన మేరకు.. 2025లో ప్రపంచవ్యాప్తంగా 82 శాతం మంది ఉద్యోగులు బర్నౌట్ ప్రమాదంలో ఉన్నారని తేల్చింది. దీనివల్ల ఉద్యోగుల కష్టాలతో కార్పొరేట్ సంస్థలూ నష్టాల్లోకి జారిపోతున్నాయి. ఇక బర్నౌట్‌కు కారణాలు చూస్తే.. 52 శాతం మంది ఉద్యోగుల్లో పనిభారమే ప్రధాన సమస్యగా చెప్పుకొచ్చారు. 41 శాతం మంది తమకు సరైన మద్దతు లేకపోవడమని వాపోయారు. ఇక వయసును ప్రామాణికంగా చూసుకుంటే.. సగటు ఉద్యోగి 42 ఏళ్ల వయసులో తీవ్రమైన బర్నౌట్‌కు గురవుతున్నాడు. వీరితో పోలిస్తే.. యువతరం కెరీర్‌లో చాలా ముందుగానే దీర్ఘకాలిక అలసటను ఎదుర్కొంటున్నారని అధ్యయనం బయటపెట్టింది. జెన్-జీ, మిలీనియల్ ఉద్యోగులు కేవలం 25 ఏళ్ల వయసులోనే బర్నౌట్‌ను అనుభవిస్తున్నారని తేల్చింది. ఆర్థిక ఒత్తిడి, విద్యార్థుల అప్పులు, అస్థిర ఉద్యోగ మార్కెట్లు.. ఈ పరిస్థితికి కారణమని తెలిసింది. బర్నౌట్‌లో లింగ అసమానతలు కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఎందుకంటే.. పురుషుల కంటే మహిళలే బర్నౌట్ అవుతున్నారు. పనిలో, ఇంట్లో గుర్తింపు లేకపోవడం, తక్కువ ప్రతిఫలం దక్కడం.. వీరి బర్నౌట్‌కు మూల కారణం. పెరుగుతున్న జీవన వ్యయం, అస్థిర కెరీర్ మార్గాలు కూడా బర్నౌట్‌కు దోహదం చేస్తున్నాయి. సోషల్ మీడియా.. అగ్నికి మరింత ఆజ్యం పోస్తున్నది. అది రోజువారీ ఒత్తిడి నుండి కోలుకోవడాన్ని మరింత కష్టతరం చేస్తున్నది. ఏటా 1,20,000 మరణాలకు పని ఒత్తిడి దారితీస్తున్నదని అధ్యయనకారులు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో బర్నౌట్‌ను వ్యక్తిగత బలహీనతగా పరిగణించొద్దనీ, దాన్ని ప్రజారోగ్య సంక్షోభంగా పరిగణించాలని సూచిస్తున్నారు. దీనిని నివారించడానికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలనీ, మూల కారణాలను పరిష్కరించాలని చెబుతున్నారు. సౌకర్యవంతమైన పని ఏర్పాట్లు, న్యాయమైన పనిభారాలు, గుర్తింపు, స్పష్టమైన కమ్యూనికేషన్ లాంటివి బర్నౌట్ రేట్లను గణనీయంగా తగ్గించగలవని అంటున్నారు.

# సీఎం పదవికి తగిన భాషేనా?



'సీఎం' అంటే ఎవరైనా చీఫ్ మినిస్టర్ అనే చెప్తారు. కొన్ని సినిమాల్లో 'కామన్ మ్యాన్' అనే నిర్వచనాన్ని కూడా ఇచ్చారు. అయితే, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి 'సీఎం' అనే పదానికి కొత్త అర్థాన్ని సృష్టించారు, అదే 'చిల్లర మనిషి'. అవును, ఇప్పుడు తెలంగాణలో ఏ మారుమూలకు వెళ్లి అడిగినా ఆయనను అదే అంటున్నారు. ఆ మాటకొస్తే దేశం మొత్తం మీద రాజకీయ నాయకులు మొదలు సామాజిక విశ్లేషకులు సైతం అదే మాట అంటున్నారు. దీనికి కారణం ఆయన నోటి దురుసు మాత్రమే. ఈ ఘనమైన పేరును తనకు తాను తెచ్చుకోవడమే కాకుండా, దేశవ్యాప్తంగా తెలంగాణ ప్రతిష్టను మసకబారేలా చేశారు. దీనికి ఎన్నో ఉదాహరణలున్నాయి. సాధారణ సమావేశం, పబ్లిక్ మీటింగ్, ప్రెస్‌మీట్, చివరికి అసెంబ్లీలో సైతం ముఖ్యమంత్రి రేవంత్ మాటలు వివాదాస్పదం అవుతున్నాయి. చిల్లర మాటలు మాట్లాడుతూ, అడ్డగోలు బూతులు వాడుతూ సాక్షాత్తు సీఎం అనే సంగతిని మరిచి ఇష్టారీతిలో ఎవర్ని పడితే వాళ్లను, ఎంతంటే అంత మాట అంటూ పైశాచికానందాన్ని పొందుతున్నారు. అయితే, ఈ క్రమంలో వ్యక్తిగా.. తను మరింత దిగజారడమే కాదు, 125 ఏండ్ల చరిత్ర కలిగి జాతీయపార్టీ నుంచి ఓ పెద్ద ప్రాంతీయ పార్టీగా దిగజారుతున్న కాంగ్రెస్‌ను ఇంకా ఇంకా దిగజారుస్తున్నారు. 'పేగులు మెడలేసుకుంటా', 'లాగులో తొండలొదులుతా', 'లాగులూడదీసి కొడతా', 'బట్టలూడదీసి కొడతా', 'బద్మాష్ గాళ్లు', 'పందికొక్కులు' ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. ఇంకా రాయలేని భాషలో తిట్టిన బూతులు ఎన్నో ఉన్నాయి. ఇలా రాసుకుంటూ పోతే ఈ వ్యాసం మొత్తం ఆయన బూతులతోనే నిండిపోతుంది. ఒక సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి కనీసం ఆలోచించకుండా వాడిన భాష ఇది. ఏ పదవీ లేని వ్యక్తికి, సమాజంలో బాధ్యతాయుతంగా ఉన్న వ్యక్తికీ తేడా తెలియనట్టుగా ఆయన వ్యవహరిస్తున్నారు. అధికారం కోసం, తన సొంత కార్యకర్తలను, అమాయకులను ఉచ్చులోకి లాగడానికి వాడిన భాషనే, సీఎం అయ్యాక కూడా వాడుతున్నారు. అలా వాడిన ఏకైక సీఎం కేవలం రేవంతే అయ్యుంటారు. స్వయాన విద్యాశాఖను పర్యవేక్షిస్తున్న రేవంత్ తన భాషను రాష్ట్రంలోని విద్యార్థులందరూ వింటారనే కనీస సోయి లేకుండా నడుచుకుంటున్నారు. రాష్ట్రం పరువు దేశవ్యాప్తంగా పోతుందనే బాధ ఏ మాత్రం తనకు లేకుండా రోజురోజుకు దిగజారి మాట్లాడుతుండటం రాష్ట్ర ప్రజలను విస్మయపరుస్తున్నది. అయితే, తన పరువు పోతున్నా రేవంత్ బూతు మాటలు ఎందుకు మాట్లాడుతున్నారంటే అతనిలోని నిస్పృహను ఫ్రస్ట్రేషన్‌ను సూచిస్తుందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలుచేస్తామని మొత్తంగా 420 హామీలు ఇచ్చి, బీఆర్ఎస్ నాయకులపై బూతు భాష వాడి, ప్రజలను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చారనే నిజం రేవంత్‌కు తెలుసు. ఇప్పుడు ఆరు గ్యారెంటీల హామీలను ఎందుకు నెరవేర్చలేదనే చర్చ సమాజంలో జరగకుండా చేయాలంటే తన నోటి దురుసుతోనే సాధ్యమని రేవంత్ నమ్ముతున్నాడు. దానికి తోడు తన మంత్రివర్గ సహచరులే సీఎంగా గుర్తించకుండా చిన్నచూపు చూస్తుండటం, ఏకంగా పత్రికా ముఖంగా, లేఖల ద్వారా ఆయనను తూలనాడుతుంటే ఆ ఫ్రస్ట్రేషన్ తీర్చుకోవడానికి ఈ బూతు భాషను వాడుతున్నాడని చిన్నపిల్లాడికి సైతం అర్థమవుతున్నది. అయితే, ఇలా ఎన్నాళ్లు నెట్టుకురాగలుతాడనేది కనీస విశ్లేషణ చేసుకుంటున్నట్టుగా కనబడటం లేదు. ఇప్పటికే అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తయ్యాయి. 40 శాతం తన పాలనా కాలం పూర్తయినా.. చెప్పుకొనే రేంజ్‌లో, ఇదీ తన ట్రేడ్‌మార్క్ అని ప్రజలకు పనికొచ్చే పని ఒక్కటీ చేయలేదు. పై పెచ్చు హైడ్రా, భూభారతి వంటి తలతిక్క పథకాలతో ప్రజలను ప్రభుత్వమే పీల్చుకుతింటుందని ప్రజలు బహిరంగంగానే రేవంత్‌ను బండ బూతులు తిడుతున్నారు. ఇది కూడా రేవంత్ తీసుకొచ్చిన ఘనమైన మార్పే అని యావత్ దేశంలో చర్చించుకుంటున్నారు. ఇదిలా కొనసాగుతున్న తరుణంలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు తెరమీదికి వచ్చాయి. ఆ ప్రాంత నివాసిగా, ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీ వ్యక్తిగా అక్కడి ప్రజలతో నిరంతరం మమేకమయ్యే నాకు జూబ్లీహిల్స్ ప్రజలు బహిరంగంగా కైంప్లెంట్స్ చేస్తున్నదిప్రధానంగా ఈ బూతులపైనే. 'ఆయనేం మనిషండి, సీఎం స్థాయిలో ఉండి ఇంత చిల్లరగా మాట్లాడుతున్నారు' అని వాళ్లు ఆక్షేపిస్తున్నారు. సినిమా వాళ్లు కూడా సెన్సార్ ముందు వాడలేని బూతులను ఈయన ఏకంగా ప్రచారంలో వాడుతున్నాడని మండిపడుతున్నారు. తమ మనసులను చూరగొనాలంటే, పనితనంతో చేయాలి, అభివృద్ధిని అందిస్తూ, సంక్షేమాన్ని కొనసాగిస్తూ చేయాలి కానీ అవేవీ లేకుండా కేవలం చిల్లర మాటలతో రెచ్చగొట్టి ఓట్లేయించుకోవడం ఉప ఎన్నికలో ఎలా సాధ్యమని ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడు అక్కడి అభ్యర్థి మాటలతో ఆగడం లేదు, తన సహజశైలిలో చేతలతో ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు. ఒకవేళ ఈ చిల్లర మాటలకు, ఆ చేతలకు ఓట్లేసి గెలిపిస్తే రేపు యావత్ రాష్ట్రం, దేశం మమ్మలను చూసే చూపులను తట్టుకోలేమని చెప్తున్నారు. ఇది జూబ్లీహిల్స్‌లో స్పష్టంగా కనిపిస్తున్న తీరు. అందుకే నాయకుడనేవాడు ఆదర్శంగా ఉంటేనే ప్రజలు అనుసరిస్తారు, మెచ్చుకుంటారు. దాన్ని వదిలేసి కేవలం బూతులనే నమ్ముకుంటే వాళ్లు కూడా అదే చేసి చూపిస్తారు, కర్రు కాల్చి వాత పెట్టి రేపు రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తారు. ఇదే నవంబర్ 14న మనకు అవగతమయ్యే సత్యం. కనీసం ఇకనుంచైనా హుందాగా, తన స్థాయికి తగ్గట్టుగా మాట్లాడే మంచి గుణాన్ని మా సీఎంకు ప్రసాదించమని దేవుడిని వేడుకోవడం తప్ప మానవ మాత్రులం మనమేం చేయగలం చెప్పండి.

# రోజూ తీవ్రమైన అలసటతో ఇబ్బందులు పడుతున్నారా..?
## అయితే ఈ ఆహారాలను తినండి..!



ప్రస్తుతం చాలా మంది ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా తరచూ అలసటకు గురవుతున్నారు. అలసట అనేది ప్రస్తుతం చాలా మందికి కామన్ సమస్యగా మారింది. రాత్రంతా సరిగ్గా నిద్రపోయినా, ఆహారం సమయానికి తీసుకున్నా కూడా పలు ఇతర కారణాల వల్ల కూడా చాలా మంది అలసటకు గురవుతున్నారు. నిద్రలేమి, పోషకాహార లోపం, వ్యాయామం లేదా శారీరక శ్రమ మరీ అతిగా చేయడం, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం, తీవ్ర భావోద్వేగాలకు తరచూ గురి కావడం, నీటిని సరిగ్గా తాగకపోవడం వంటివి అలసట వచ్చేందుకు కారణం అవుతున్నాయి. అలాగే టీ, కాఫీలన అతిగా తాగేవారికి, మద్యం అధికంగా సేవించే వారికి కూడా అలసట వస్తుంటుంది. అలసట ఉన్నవారు శరరీంలో శక్తి లేనట్లు ఫీలవుతారు. ఉదయం నిద్రలేవగానే తీవ్రమైన అలసటగా అనిపిస్తుంది. చిన్న పనిచేసినా తీవ్రంగా నీరసం వస్తుంది. అయితే అలసట అనేది పెద్ద సమస్య కాదు. ఆయా విషయాల్లో మార్పులు చేసుకోవడంతోపాటు తినే ఆహారం విషయంలోనూ జాగ్రత్తలను పాటిస్తే అలసటను సులభంగా తగ్గించుకోవచ్చు.

### సంక్లిష్టమైన పిండి పదార్థాలు..

అలసట సమస్య ఉన్నవారు వేళకు నిద్రించే ప్రయత్నం చేయాలి. వేళకు భోజనం చేయాలి. జంక్ ఫుడ్ తీసుకోకూడదు. పోషకాలు ఉన్న ఆహారాలనే తినాలి. వ్యాయామం శరీరానికి ఎంత అవసరమో అంతే చేయాలి. శారీరక శ్రమ చేసేవారు నిరంతరాయంగా చేయకూడదు. మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవాలి. టీ, కాఫీలను అతిగా సేవించకూడదు. మద్యం తాగడం మానేయాలి. పొగ తాగకూడదు. ఒత్తిడి, ఆందోళనను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను యోగా, ధ్యానం దోహదం చేస్తాయి. ఈ విధంగా పలు సూచనలు పాటిస్తే అలసట చాలా వరకు దూరం అవుతుంది. ఇక ఆహారం విషయంలోనూ అనేక మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పలు ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరిగి అలసట తగ్గుతుంది. అలసట ఉన్నవారు ఓట్స్, కినోవా, బ్రౌన్ రైస్‌ను తింటే ఫలితం ఉంటుంది. వీటిల్లో ఉండే సంక్లిష్టమైన పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీని వల్ల శరీరానికి నిరంతరం శక్తి లభిస్తూనే ఉంటుంది. దీంతో యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. అలసట తగ్గిపోతుంది.

### ఐరన్ ఉండే ఆహారాలు..


అలసట ఉన్నవారు చిలగడదుంపలు, ఆలుగడ్డలు, పప్పు దినుసులు, బీన్స్ వంటి ఆహారాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. చికెన్, మటన్‌ను కూడా తినవచ్చు. కోడిగుడ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాల్సి ఉంటుంది. రోజుకు ఒక కోడిగుడ్డును ఉడకబెట్టి తినాలి. కొవ్వు తీసిన పాలు, పెరుగు తీసుకోవాల్సి ఉంటుంది. నెయ్యి, పనీర్ కూడా మేలు చేస్తాయి. సోయా పాలను కూడా తాగవచ్చు. సోయా టోఫు, పీనట్ బటర్‌ను తింటున్నా ఉపయోగం ఉంటుంది. ఇక ఐరన్ లోపం వల్ల కూడా అలసట తరచూ వస్తుంది. కనుక శరీరానికి ఐరన్ లభించేలా చూసుకోవాలి. ఐరన్ ఉండే ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. ఐరన్ మనకు పాలకూర, మటన్, రొయ్యలు, చేపలు, పప్పు దినుసులు, గుమ్మడి విత్తనాలు, తృణ ధాన్యాల్లో లభిస్తుంది. వీటిని తినడం వల్ల ఐరన్ లభించి అలసట, నీరసం తగ్గిపోతాయి. యాక్టివ్‌గా మారుతారు.

### విటమిన్ బి12, విటమిన్ సి ఆహారాలు..

విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. క్యాప్సికం, సిట్రస్ ఫలాలు, స్ట్రా బెర్రీలను తింటే విటమిన్ సి లభిస్తుంది. ఇది మన శరీరాన్ని యాక్టివ్‌గా మార్చి ఉత్సాహంగా ఉండేలా చేస్తుంది. అలసటను తగ్గిస్తుంది. శరీరంలో విటమిన్ బి12 లోపం ఉన్నా కూడా నీరసంగా, అలసటగా ఉంటుంది. కనుక విటమిన్ బి12 లభించేలా చూసుకోవాలి. ఈ విటమిన్ ఎక్కువగా మటన్, చేపలు, కోడిగుడ్లు, పాల ఉత్పత్తులు, పుట్ట గొడుగుల్లో లభిస్తుంది. కనుక వీటిని తింటుంటే ఉపయోగం ఉంటుంది. అలాగే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే అవకాడోలు, బాదంపప్పు, వాల్ నట్స్, చియా విత్తనాలు, అవిసె గింజలను తింటుండాలి. ఇవన్నీ అలసటను తగ్గించి శరీరానికి శక్తిని అందిస్తాయి. దీంతో యాక్టివ్‌గా మారుతారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరసం తగ్గుతుంది. ఇలా ఆయా ఆహారాలను తీసుకుంటుంటే అలసటను సులభంగా దూరం చేసుకోవచ్చు.

# కోడిగుడ్లను తినని వారు ఈ ఆహారాలను తినాలి.. ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు..

కోడిగుడ్లను తినడం వల్ల ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. కోడిగుడ్లలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అత్యుత్తమ ప్రోటీన్లు, విటమిన్ డి, అనేక రకాల బి విటమిన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అందుకనే కోడిగుడ్లను సంపూర్ణ పౌష్టికాహారంగా చెబుతారు. అయితే కోడిగుడ్లను కొందరు తినలేరు. శాకాహారం తినేవారితోపాటు అలర్జీలు ఉండేవారు కోడిగుడ్లను తినరు. దీని వల్ల అనేక పోషకాలను కోల్పోయిన భావన కలుగుతుంది. అయితే కోడిగుడ్లను తినకపోయినా ఫర్వాలేదు, ఎందుకంటే అచ్చం గుడ్లలో ఉండే లాంటి పోషకాలు ఇతర శాకాహారాల్లోనూ ఉంటాయి. వాటిని తినడం వల్ల కూడా కోడిగుడ్లను తిన్న లాంటి పోషకాలను పొందవచ్చు. ఆయా ఆహారాలను కోడిగుడ్లకు చక్కని ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు. అందువల్ల వాటిని తింటే కోడిగుడ్ల మాదిరిగా ఎన్నో పోషకాలను పొందవచ్చు. సోయా టోఫు, పెరుగు.. సోయా టోఫును కోడిగుడ్లకు చక్కని ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు. ఇందులో అత్యుత్తమ స్థాయి వృక్ష సంబంధ ప్రోటీన్లు ఉంటాయి. మన శరీరానికి కావల్సిన 9 ముఖ్యమైన అమైనో ఆమ్లాలు మనకు సోయా టోఫు ద్వారా లభిస్తాయి. అలాగే ఐరన్, క్యాల్షియం, మాంగనీస్ కూడా అధిక మొత్తంలో లభిస్తాయి. సోయా టోఫును తినడం వల్ల కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ అసలే ఉండదు. కనుక బరువు తగ్గడం తేలికవుతుంది. ఇందులో ఉండే ఐసో ఫ్లేవోన్స్ ఎముకలను, గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే పెరుగును కూడా కోడిగుడ్లకు ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు.



ఇందులో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. క్యాల్షియంను అధికంగా పొందవచ్చు. పెరుగును అత్యుత్తమ ప్రొ బయోటిక్ ఆహారంగా చెబుతారు. దీన్ని రోజూ తింటుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ శక్తి పెరుగుతుంది. క్యాల్షియం వల్ల ఎముకలు, దంతాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.

### పప్పు దినుసులు, కినోవా..

పప్పు దినుసులు, బీన్స్‌ను కూడా కోడిగుడ్లకు చక్కని ప్రత్యామ్నాయ ఆహారంగా పేర్కొనవచ్చు. వీటిల్లో ఫైబర్ అధిక మొత్తంలో ఉంటుంది. ప్రోటీన్లు సైతం అధికంగా లభిస్తాయి. ఐరన్, ఫోలేట్ వంటి పోషకాలను కూడా పొందవచ్చు. వీటిని తినడం వల్ల జీర్ణ శక్తి మెరుగు పడుతుంది. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఫోలేట్ వల్ల గర్భస్థ శిశువుకు మేలు జరుగుతుంది. గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారు. అలాగే కోడిగుడ్లను తినలేని వారు కినోవాను తీసుకోవచ్చు. ఇందులోనూ ప్రోటీన్లు అధిక మొత్తంలో ఉంటాయి. అలాగే ఫైబర్, మెగ్నిషియం, ఐరన్ వంటి పోషకాలను సైతం పొందవచ్చు. కినోవాను తింటే శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. కినోవాలో ఉండే మెగ్నిషియం కారణంగా కండరాలు ప్రశాంతంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల నొప్పులు తగ్గుతాయి. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

### పనీర్, అవిసె గింజలు..

కోడిగుడ్లను తినని వారికి పనీర్ కూడా చక్కని ఆహారం అని చెప్పవచ్చు. దీన్ని తింటున్నా కూడా హై క్వాలిటీ ప్రోటీన్లు లభిస్తాయి. అలాగే క్యాల్షియం, విటమిన్ బి12 వంటి పోషకాలను సైతం పొందవచ్చు. పనీర్‌ను తినడం వల్ల శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా పనిచేస్తారు. బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. కండరాలకు మరమ్మత్తులు జరుగుతాయి. కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే అవిసె గింజలను తింటున్న కూడా ఉపయోగం ఉంటుంది. వీటిని కూడా కోడిగుడ్లకు ప్రత్యామ్నాయ ఆహారంగా చెప్పవచ్చు. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి మెదడును, గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరానికి కావల్సిన ఫైబర్‌ను అందిస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

## ఎండిన తులసి మొక్కలను పడేస్తున్నారా ఇలా వాడండి



తులసి మొక్క ప్రతీ ఒక్కరి ఇంట్లో ఉండాల్సిన మొక్క. ఇది సంప్రదాయమైన మొక్క. తులసిలో ఎన్నో పోషకాలు నిండి ఉన్నాయి. ఆయుర్వేద పరంగా కూడా తులసిని ఉపయోగిస్తూ ఉంటారు. తులసి మొక్క నుంచి ఆక్సిజన్ రిలీజ్ అవుతూ ఉంటాయి. తులసిని ఎలా తీసుకున్నా కూడా శరీరానికి పోషకాలు అందుతాయి. ఒక్కోసారి ఇంట్లో ఒక్కోవైపు తులిసి మొక్క అనేది ఎండిపోతూ ఉంటుంది. దీంతో చాలా మంది వీటిని తీసి పారేస్తూ ఉంటారు. అలా పడేయకుండా ఎండిపోయిన తులసి మొక్కను కూడా ఉపయోగించుకోవచ్చు. ఆరోగ్యాన్ని పెంచుకునేందుకు యూజ్ చేయవచ్చు. మరి అదెలాగో ఇప్పుడు చూద్దాం.

**తులసి ఆకులు:** ఎండిపోయిన తులసి ఆకుల్ని పడేయకుండా వాటిని చాలా రకాలుగా ఉపయోగించవచ్చు. ఎండిన తులసి ఆకుల్ని శుభ్రంగా కడిగి.. ఎండలో ఎండే దాకా మళ్లీ ఆరబెట్టండి. లేదంటే ఫ్యాన్ కింద అయినా ఆరబెట్టవచ్చు. ఆరిన తర్వాత వీటిని మిక్సీలో వేసి పొడర్‌లా చేసుకోవాలి. ఈ పొడితో హెర్బల్ టీలు తయారు చేసుకోవచ్చు. మరుగుతున్న నీటిలో ఈ పొడి వేసి మరిగించి.. ఆ నీటిని తాగవచ్చు. తేనె కూడా మిక్స్ చేసుకోవచ్చు. ఈ టీ తాగడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది బాగా పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లు త్వరగా ఎటాక్ కాకుండా ఉంటాయి.

**ఎరువుగా:** మొక్క ఎండిపోతే పారేయకుండా దాన్ని ఇతర వాటికి ఎరువుగా ఉపయోగించవచ్చు. తులసి ఆకుల్ని వేరు చేసి చేతులతో బాగా నలపాలి. ఇప్పుడు ఈ పొడిని మీ ఇంట్లో పెంచుకునే మొక్కల మొదట్లో వేయండి. ఇలా వేయడం వల్ల భూమికి సారం అనేది పెరుగుతుంది. మొక్కలు బాగా గ్రోత్ అవుతాయి.

**కొత్త మొక్క:** ఎండి తులసి మొక్కల్లో ఉండే విత్తనాలను సేకరించి కొత్త మొక్క తయారు చేసుకోవచ్చు. ఎండిన మొక్క నుంచి తులసి విత్తనాలను వేరు చేసి.. అదే కుండీలో పక్కకు చల్లండి. నీరు పోస్తూ ఉండండి. ఇలా చేయడం వల్ల కొత్త తులసి మొక్కలు వస్తాయి. అదే విధంగా తులసి మొక్క కాండాలను పారేయకుండా ఎండలో చక్కగా ఆరబెట్టండి. అవి బాగా ఎండిన తర్వాత వాటిని ఓ కవర్‌లో పెట్టి.. హోమాలు, పూజలకు ఉపయోగించవచ్చు. ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు బాధ్యత వహించదు.

## తెలంగాణలో విరబూసిన కుంకుమ పువ్వు




కుంకుమ పువ్వు ఒకరకమైన ఖరీదైన సుగంధ ద్రవ్యము. కుంకుమ పువ్వును ఇంగ్లీషులో శాఫ్రాన్ ఫ్రాన్ అంటారు. ఇది జాఫరాన్ అనే అరబిక్ పదం నుంచి వచ్చింది. అరబిక్‌లో జాఫరిన్ అంటే పసుపు అని అర్థం. కుంకుమ పువ్వు అందించే మొక్కలను ప్రత్యేకంగా పెంచుతారు. పువ్వు మధ్య ఉండే రేణువులను తీసి కుంకుమ పువ్వు తయారు చేస్తారు. ఒక కిలో కుంకుమపువ్వు తయారు చేయాలంటే కనీసం రెండు లక్షల పూలు అవసరమవుతాయి. అందుకే వీటి ధర చాలా అధికంగా ఉంటుంది. అందుకే దీనిని బంగారంలాగా తులాల లెక్కన సేల్ చేస్తారు. కుంకుమ పువ్వు రుచికి కొద్దిగా చేదుగా, తియ్యగా వుంటుంది. కుంకుమపువ్వు%ా% పేరు వినగానే కాశ్మీర్ గుర్తుకొస్తుంది. ఎందుకంటే మనదేశంలో ఇది కేవలం అక్కడ మాత్రమే పండుతుంది. కానీ నిజానికి దీని స్వస్థలం దక్షిణ ఐరోపా. అక్కడ నుంచే వివిధ దేశాలకు విస్తరించింది. గ్రీసు, స్పెయిన్, ఇరాక్, ఇటలీ, సిసిలీ, టర్కీ, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాల్లో దీన్ని ఎక్కువగా పండిస్తారు. అయితే అన్నింటిలోకీ కాశ్మీరీ కేసర్ నాణ్యమైనది. మనదేశంలో ఉత్తరాది రాష్ట్రాల్లో దీనిని 'కేసర్' అంటారు. కుంకుమ పువ్వు పండాలి అంటే వాతావరణంలో అధిక తేమ అస్సలు ఉండకూడదు. మట్టి గుల్లగా ఉండాలి, అత్యధికంగా ప్రకృతిసిద్ధమైన ఎరువులు వాడాలి, వర్షపాతం తక్కువగా ఉండాలి. దుంప నాటిన రెండు నెలలకే పుష్పాలు పూస్తాయి. శీతాకాలం చివరలో కుంకుమ పువ్వు పంట కోతకు వస్తుంది.

## గులాబీ దళపతి ఎందుకు సైలెంట్ అయ్యారు జనంలోకి మాజీ సీఎం రాక అప్పుడేనా




కేసీఆర్ రాజకీయ వ్యూహాల్లో మౌనానిది కీలక పాత్ర. ఆయన కీలకమైన విషయాల్లో మౌనంగా ఉంటారు. సరైన సమయం చూసి ఎంటర్ అవుతారు. మరి ఇన్ని ఇష్యూస్ ఉన్నా కేసీఆర్ రియాక్ట్ కాకపోవడానికి కారణం ఏంటి..? అధికార పార్టీకి టైమ్ ఇస్తున్నారా..? సమయం కోసం ఎదురు చూస్తున్నారా..? అన్న చర్చ తెలంగాణ వ్యాప్తంగా సాగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం మినహా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడూ బయటకు రాలేదు. మధ్యలో ఒక్కసారి మాత్రం తెలంగాణ భవన్ లో సమావేశం ఏర్పాటు చేసి శాసనమండలి నేతగా మధుసూదనాచారిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఇక ప్రజా సమస్యల విషయంలో, ప్రభుత్వం వ్యతిరేకతపై, ఇప్పటివరకు ఈ తెలంగాణలో హాట్ హాట్ గా ఉన్న హైడ్రా, మూసి పరివాహక బాధితులు, రైతులు, రుణమాఫీ ఇలా ఏ అంశం లోను కనీసం ప్రెస్ నోట్ కూడా విడుదల చేయలేదు. తెలంగాణలో ఎంత రచ్చ జరుగుతున్న ఆయన మాత్రం ఫామ్ హౌస్ కే పరిమితవయ్యారు. ఇందుకు కారణం కొత్తగా ఏర్పాట ప్రభుత్వానికి కనీసం ఏడాదైనా సమయం ఇవ్వాలని ఆయనే మొదట్లోనే చెప్పారు. పార్టీ నేతలు కూడా కేసీఆర్ బయటకు రావాలని ప్రజల తరపున నిలబడాలని ప్రజలు కోరుకుంటున్నా ఆయన మాత్రం ప్రభుత్వం హనీమూన్ పీరియడ్ అయిపోయిన తర్వాతే ఆయన మాట్లాడతారు అంటూ చెప్పుకొచ్చారు. గత ఏడాది డిసెంబర్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఈ డిసెంబర్ తో ప్రభుత్వానికి వన్ ఇయర్ కంప్లీట్ అవుతుంది. దీంతో కెసిఆర్ ప్రజలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇందుకోసం ఏర్పాట్లు కూడా చేస్తున్నాయి. ఇప్పటికే పార్టీ చేపడుతున్న కార్యకలాపాల్లో కేసీఆర్ బ్యాక్ గ్రౌండ్ లో విహాత్మకంగా వ్యవహరిస్తున్న%ా% ఇకపై ఫ్రంట్ రోలో నిలబడబోతున్నారని పార్టీ నేతలు చెప్తున్నారు. రైతుల సమస్యల నుంచి గ్రేటర్ హైదరాబాద్లో హైడ్రా కూల్చివేతల వారికి ప్రతి అంశంపై కేసీఆర్ డిసెంబర్ లో స్పందించబోతున్నారు. కేవలం ప్రెస్ మీట్ కె పరిమితం కాకుండా ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాల్లోనూ పాల్గొననున్నారు. జిల్లా యాత్రలు కూడా చేయబోతున్నట్లు సమాచారం. డిసెంబర్లో కేసిఆర్ పూర్తి రాష్ట్రస్థాయి కమిటీతోపాటు, జిల్లా మండల కేంద్రాల్లోనూ పార్టీ కమిటీలను నియమిస్తారు. అనేక ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేసి ఆయనే స్వయంగా పాల్గొనబోతున్నారు. ఒక ఏడాది కాలంగా కేసిఆర్ స్పీచ్ లను మిస్ అయిన తెలంగాణ ప్రజలకు ఇక డిసెంబర్‌లో ఫుల్ మీల్స్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది.

## మీ ధమనులు శుభ్రంగా ఉన్నాయా లేదా ఇలా నిర్ధారించుకోండి



గుండె మానవ శరీరంలో ముఖ్యమైన అవయవం. గుండె పనితీరును బట్టే మనిషి ఆయుష్షును నిర్ణయిస్తారు. నేటి కాలంలో గుండెకు రక్తం సరఫరా సరిగా లేక గుండె ఆగిపోవడం వల్ల సంభవిస్తున్న మరణాలే ఎక్కువ ఉంటున్నాయి. అసలు గుండెకు రక్తం సరఫరా కావడంలో ఆటంకాలు ఎందుకు ఏర్పడతాయి? దీని వెనుక ఉన్న కారణాలు ఏంటి? గుండెకు రక్తం సరఫరా చేసే ధమనులు శుభ్రంగా ఉన్నాయా లేదా ఎలా తెలుస్తుంది? తెలుసుకుంటే..

**ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఉండాలంటే ఇలా చేయండి..!**

గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులు ఇరుకైనప్పుడు లేదా అడ్డంకిగా మారినప్పుడు, కరోనరీ ఆర్టరీ డిసీజ్ అని పిలవబడే హార్ట్ బ్లాకేజ్ సమస్య వస్తుంది. ఈ సమస్య ప్రధానంగా కొవ్వు నిల్వలు, కొలెస్ట్రాల్, ఇతర పదార్థాల చేరడం వల్ల ధమని గోడలలో ఫలకాలు ఏర్పడతాయి. ఈ ఫలకాలు గట్టిపడటం, చీలిపోవడం వంటివి జరగడం వల్ల గుండె కండరాలకు రక్త ప్రసరణను తగ్గుతుంది. దీని వల్ల ఛాతీలో నొప్పి, శ్వాస ఆడకపోవడం వంటి సమస్యలు ఏర్పడతాయి. ఇలా ఏర్పడే సమస్యను ఆంజినా అని అంటారు. ఈ సమస్య ఉన్నవారిలో గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.హార్ట్ బ్లాక్‌ను గుర్తించడం చాలా కష్టంగా ఉన్నప్పటికీ, కొన్ని లక్షణాల ద్వారా ధమనులలో అడ్డంకులు ఉన్నాయా లేదా అనే విషయం తెలుసుకోవచ్చు..

హార్ట్ బ్లాక్‌లను వాటి తీవ్రత ఆధారంగా వర్గీకరించవచ్చు. మూడు స్థాయిల అడ్డంకులు ఉన్నాయి..

కొలెస్ట్రాల్ పెరిగితే శరీరంలో కనిపించే లక్షణాలు ఇవే..!

**ఫస్ట్-డిగ్రీ హార్ట్ బ్లాక్..**

ఇది మొదటి స్థాయి హార్ట్ బ్లాక్.. దీనికి ఎక్కువ వైద్య చికిత్స అవసరం ఉండకపోవచ్చు. రోగులు ఈ స్థాయిలో ఎటువంటి లక్షణాలు లేకుండా జీవితాన్ని గడపుతారు. ఇది %జుజ+%లో తెలుస్తుంది.

**సెకండ్-డిగ్రీ హార్ట్ బ్లాక్..**

ఇందులో విద్యుత్ సంకేతాలు గుండెలోని అన్ని గదులకు చేరవు. గుండె సాధారణ వేగంతో కొట్టుకోవడంలో సహాయపడటానికి పేస్‌మేకర్ అవసరం కావచ్చు.

**థర్డ్-డిగ్రీ హార్ట్ బ్లాక్..**

ఇందులో జఠరికలు, కర్ణిక మధ్య కమ్యూనికేషన్ ఉండదు. ఇది చాలా తీవ్రమైన స్థాయి. ఇది మెడికల్ ఎమర్జెన్సీగా కూడా మారవచ్చు.

జాగ్రత్త.. ఈ సమస్యలున్న వారు పసుపు పాలు తాగకూడదు..!

**హార్ట్ బ్లాకేజ్ రాకూడదంటే..**

జీవనశైలి మార్పుల ద్వారా గుండె ఆగిపోవడాన్ని నివారించవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం, శారీరక వ్యాయామం, రోజంతా చురుగ్గా ఉండటం. బరువును నియంత్రణలో ఉంచుకోవడం వల్ల గుండె సంబంధ సమస్యలను అధిగమించవచ్చు.

## కపుల్స్ తక్కువ ధరతో సందర్శించడానికి బెస్ట్ దేశం థాయిలాండ్ మరోలోకానికి తలుపులు తెరచినట్లే

సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకూ దేశ విదేశాల్లో అందమైన ప్రదేశాలను సందర్శించాలని కోరుకుంటారు. అలా భారతీయులు విదేశాలకు వెళ్ళాలనుకుంటే థాయిలాండ్ బెస్ట్ ప్లేస్. తాజాగా ప్రముఖ నటి ఫ్యాషన్ డిజైనర్ షామా సికందర్ తన భాగస్వామితో కలిసి థాయిలాండ్‌లోని కొన్ని ప్రదేశాలను అన్వేషిస్తుంది. మీరు కూడా మీ భాగస్వామితో కలిసి విదేశాలలో సందర్శించడానికి వెళ్లాలనుకుంటే.. థాయిలాండ్ కూడా దీనికి ఉత్తమ ఎంపిక. ఇక్కడ మీరు మీ భాగస్వామితో కలిసి ఈ ప్రసిద్ధ స్థలాలను అన్వేషించవచ్చు. ఆ అందమైన ప్రదేశాల గురించి తెలుసుకుందాం ప్రముఖ భారతీయ నటి ఫ్యాషన్ డిజైనర్ షామా సికిందర్ ప్రస్తుతం తన భర్త జేమ్స్ మిల్లిరోన్‌తో కలిసి థాయిలాండ్‌లో విహారయాత్ర చేస్తోంది. తన సోషల్ మీడియాలో ఓ పోస్ట్ షేర్ చేసింది. ఈ చిత్రంతో పాటు పచ్చని అడవిలో దాగి ఉన్న ఈ పురాతన దేవాలయం చియాంగ్ మాయిని కనుగొనడం మరొక కాలంలో వెళ్ళడానికి డోరీ తీసినట్లు అనిపిస్తుందనే క్యాప్షన్ ఆ పోస్ట్ కు జత చేసింది. మీరు కూడా తక్కువ ధరలో అందమైన థాయిలాండ్ టూర్ ను ఎంజాయ్ చేయవచ్చు. స్నేహితులతోనే కాదు మీ భాగస్వామితో కలిసి సందర్శించడానికి థాయిలాండ్ చాలా అందమైన ప్రదేశం. పెళ్లి తర్వాత విదేశాలకు వెళ్లాలనుకుంటే మీ బడ్జెట్‌లో థాయ్‌లాండ్‌కు వెళ్లేలా ప్లాన్ చేసుకోవచ్చు. ఈరోజు థాయ్‌లాండ్‌లోని కొన్ని ప్రత్యేక ప్రదేశాల గురించి ఇక్కడికి ఎక్కడికి ఎలా వెళ్లాలో పూర్తి వివరాలు తెలుసుకుందాం. ఫుకెట్‌లో సందర్శించడానికి ప్రసిద్ధ ప్రదేశాలు బీచ్‌లో మీ భాగస్వామితో కొంత ప్రశాంతంగా గడపాలనుకుంటే ఫుకెట్‌లోని పటాంగ్ బీచ్‌కి వెళ్లవచ్చు. ఇక్కడి సహజ దృశ్యం చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. అందమైన బీచ్‌లు, రోడ్లు, మార్కెట్‌లతో పాటు ఇక్కడ రుచికరమైన వంటకాలను కూడా ఆస్వాదించవచ్చు. అంతేకాదు మీరు సమీపంలోని స్థానిక దేవాలయాలను కూడా సందర్శించవచ్చు.ఫుకెట్‌లోని జేమ్స్ బాండ్ ద్వీపం థాయిలాండ్‌లోని ఫుకెట్ నగరానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫాంగ్ న్గా బేలో ఉంది. స్థానిక ప్రజలలో దీనిని కో తపు అని కూడా పిలుస్తారు. మీరు




ఫుకెట్ నుండి స్పీడ్ బోట్ లేదా పెద్ద పడవ ద్వారా ఇక్కడకు చేరుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రదేశం సున్నపురాయి రాళ్లకు చాలా ప్రసిద్ధి చెందింది. ఇది ఆకుపచ్చ రంగులో భిన్నంగా కనిపిస్తుంది.చియాంగ్ మాయి మీరు థాయిలాండ్ లోని చియాంగ్ మాయి సందర్శనానికి బెస్ట్ ప్లేస్. ఇది థాయ్‌లాండ్‌లోని రెండవ అతిపెద్ద నగరం. గణేశ పుణ్యక్షేత్రం చియాంగ్ మాయి ఆర్కేడ్, సువాన్ డాక్ గేట్, మోంతా థాన్ జలపాతం, చియాంగ్ మై నైట్ సఫారి, ఆంగ్‌కేవ్ రిజర్వాయర్, వాట్ ఫా లాట్ హైక్ (సన్యాసుల మార్గం), వాట్ సువాన్ డాక్, తా ఫా వాకింగ్ స్ట్రీట్, వాట్ చియాంగ్ మాన్ యు వంటి అనేక ప్రదేశాలు ఉన్నాయి. ఈ నగరం ట్రిప్ కూడా ఎంతో మధురమైన జ్ఞాపకంగా మారుతుంది.

**థాయ్‌లాండ్‌లో సందర్శించడానికి ప్రసిద్ధ ప్రదేశాలు**

ఇవి మాత్రమే కాదు మీరు గ్రాండ్ ప్యాలెస్, ఎలిఫెంట్ నేచర్ పార్క్, టైగర్ కింగ్‌డమ్, చియాంగ్ రాయ్ వైట్ టెంపుల్, ఫాంగ్ న్గా బే, సఫారీ వరల్డ్, బ్యాంకాక్, పట్టాయా, కో ఫై ఫై, చియాంగ్ మాయి, క్రాబి, అయుతయ, కో స్యామ్యూయి, హువా హిన్‌లను కూడా సందర్శించవచ్చు. కాంచనబురి, థాయ్‌లాండ్‌లోని కావో సామ్ రోయ్ యోట్ నేషనల్ పార్క్, సుఖోథాయ్, దోయి సుతేప్ వంటి ప్రదేశాలను కూడా సందర్శించవచ్చు.

## రోజూకు ఒక గుప్పెడు తిన్నా ఊహించలేనన్ని బెనిఫిట్స్



పెసరట్టు తిన్నవాళ్లకే తెలుస్తుంది.. ఆ రుచి ఏంటో.. పెసరట్టు ఉండే రుచే వేరు. అల్లం, పచ్చి మిర్చి వేసి, కొద్దిగా ఉప్మా పెట్టి.. నెయ్యి వేసి దోరగా కాల్చుకుని తింటే.. తిన్నవాళ్లు ఆహా అంటారు. చెబుతుంటేనే నోట్లో నీళ్లు ఊరుతున్నాయి. అంత రుచిగా ఉంటుంది పెసరట్టు. పెసరట్టుకు మరే పోటీ లేదు. ఇంతకు ముందు రోజుల్లో వారంలో రెండు సార్లు అయినా పెసరట్లు వేసేవారు. కానీ ఇప్పుడు వీటిని పెద్దగా ఎవరూ తినడం లేదు. పెసలు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో శరీరానికి కావాల్సిన పోషకాలు చాలానే లభిస్తాయి. పెసలతో వడలు వేసినా చాలా రుచిగా ఉంటాయి. ఉడకబెట్టి గుగ్గిళ్ల రూపంలో తీసుకున్నా టేస్టీగానే ఉంటాయి. గ్యాస్ అని చాలా మంది వీటిని పక్కన పెట్టేశారు. కానీ ఇవి ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. ప్రతి రోజూ ఉడకబెట్టినవి ఓ గుప్పెడు తిన్నా చాలా మంచిది. పెసలు తినడం వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**పెసల్లో ఉండే పోషకాలు:** విటమిన్లు బి2, బి3, బి5, బి6, బి1, ఐరన్, కాపర్, ఫాస్ఫరస్, ఫొటాషియం, ఫోలేట్, మాగనీస్, జింక్, ఫైబర్, సెలీనియం వంటి పోషకాలు లభిస్తాయి.

రోగ నిరోధక శక్తి: పెసలు తింటే శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. ఇమ్యూనిటీ స్ట్రాంగ్‌గా ఉంటే ఎలాంటి వ్యాధులు వచ్చినా తట్టుకుంటారు. అలసట, నీరసం దరి చేరకుండా ఉంటాయి. రోగాలతో పోరాడే శక్తి లభిస్తుంది. సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయి.

**జీర్ణ సమస్యలు మాయం:** ప్రస్తుత కాలంలో చాలా మంది జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అజీర్తి, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో పెసలు చక్కగా పని చేస్తాయి. పొట్ట ఆరోగ్యాన్ని కూడా పెంచుతాయి. కడుపులో ఉండే మలినాలు, వ్యర్థాలను బయటకు పంపుతుంది.

**రక్త హీనత:** రక్త హీనత సమస్యతో ఇబ్బంది పడేవారు పెసలు తినడం వల్ల మంచి రిజల్ట్ ఉంటుంది. ఈ సమస్య లేని వాళ్లు తిన్నా ఐరన్ లోపం తలెత్తకుండా ఉంటుంది. రక్తం పడితే మనిషి ఆరోగ్యంగా ఉంటాడు.

**బ్యాడ్ కొలెస్ట్రాల్ కంట్రోల్:** పెసలు తినడం వల్ల శరీరంలో ఉండే బ్యాడ్ కొలెస్ట్రాల్ అనేది కరిగిపోతుంది. కొలెస్ట్రాల్ తగ్గడం వల్ల రక్త ప్రసరణ సజావుగా జరుగుతుంది. గుండె ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది.

**అదుపులో షుగర్ వ్యాధి:** బీపీ, షుగర్ వ్యాధులతో బాధ పడేవారు రెగ్యులర్‌గా పెసలు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. షుగర్ అనేది అదుపులోకి వస్తుంది. పెసలు తింటే రక్తంలో షుగర్ లెవల్స్ అమాంతం పెరగవు.

## చనిపోయిన 11 నిమిషాల తర్వాత బతికిన మహిళ స్వర్గం, నరకం చూసి వచ్చిందట షాకింగ్



మరణం ఎప్పుడు ఎలా వస్తుందో, మరణం తర్వాత ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. కానీ, కొందరు మాత్రం మరణం గురించి విచిత్రమైన వాదనలు చేస్తుంటారు. అలాంటిదే ఇక్కడ ఒక మహిళ కూడా ఇదే విధమైన వాదనను చేసింది. ఆ మహిళ క్లినికల్‌గా 11 నిమిషాలు చనిపోయి, తర్వాత మళ్లీ బతికినట్లు డాక్టర్లు ప్రకటించారు. అయితే తాను చనిపోయినప్పుడు స్వర్గం, నరకం రెండింటినీ చూశానని చెప్పటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అవును మీరు విన్నది నిజమే.. అమెరికాలోని కాన్సాస్‌కు చెందిన ఓ మహిళ తాను స్వర్గాన్నే కాదు నరకాన్ని కూడా చూశానని చెప్పింది. పూర్తి వివరాల్లోకి వెళితే. 2019 లో 68 ఏళ్ల షార్లెట్ హెూమ్స్ హై బీపీతో అనారోగ్యానికి గురికావటంతో ఆసుపత్రి తరలించారు. ఆమె పరిస్థితి విషమించి అపస్మారక స్థితికి చేరుకుంది. ఆమె 11 నిమిషాల పాటు వైద్యపరంగా చనిపోయినట్లు డాక్టర్లు వెల్లడించారు. ఈ సమయంలో తాను స్వర్గానికి వెళ్లినట్లు హెూమ్స్ పేర్కొంది. అక్కడ దేవదూతలను, తన కుటుంబ సభ్యులను కలిశానని చెప్పింది. ఇది మనం ఊహించేదానికంటే చాలా అద్భుతంగా ఉంటుందని షార్లెట్ స్వర్గం గురించి వివరించింది. అక్కడ మరణించిన తన తల్లి, తండ్రి, చెల్లిని కలిసిందట. వారు చాలా ఆరోగ్యంగా 30 ఏళ్ల వయసులో ఉన్నట్లు కనిపించారని ఆమె చెప్పింది. ఈ క్రమంలోనే తాను నరకం కూడా చూశానని చెప్పింది. అక్కడ కొంతమంది నర్సులను చూశానని చెప్పింది. అక్కడ అద్భుతమైన చెట్లు, గడ్డి అన్నీ చూశాను. స్వర్గంలో తాను సువాసనగల పువ్వుల వాసన, మధురమైన సంగీతాన్ని విన్నానని చెప్పింది. ఈ అద్భుత అనుభవంతో పాటు, తాను నరకాన్ని కూడా చూశానని చెప్పింది. అంతలోనే మళ్లీ తనను ఎవరో తన శరీరంలోకి లాగబడినట్లుగా అనిపించిందని చెప్పాంది. లేచి చూస్తే ఆసుపత్రి బెడ్‌లో ఉన్నట్లు తెలుసుకుంది. ఆ సమయంలో షార్లెట్ భర్త డానీ తన పక్కనే ఉన్నాడు. రెండు వారాల తరువాత పూర్తిగా కోలుకొని హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యింది. అనంతరం చాలా సంవత్సరాల పాటు ఆమె పొందిన ఈ అనుభవాల గురించి అందరితో చెబుతూనే ఉంది. చివరకు 2023, నవంబర్ 28న 72 ఏళ్ల వయసులో ఆమె చనిపోయింది. అప్పటిదాకా తాను స్వర్గం, మరణాంతర జీవితాన్ని అనుభవించినట్లు చెప్పింది. ప్రజలు ఎప్పుడూ ఆశను కోల్పోవద్దని కోరింది. ఈ విషయం గురించి డానీ ఒక షోలో వెల్లడించారు. షార్లెట్ కోమాలో ఉన్నప్పుడు ఆమె పూల గురించి మాట్లాడటం మొదలుపెట్టింది. నేను చుట్టూ చూశాను, ఆ ఆసుపత్రి రూమ్‌లో పూలు ఏమీ లేవు. అప్పుడే నాకు తెలిసింది, షార్లెట్ అప్పుడు ఈ లోకంలో లేదని తమకు అర్థమైందని చెప్పాడు.

# మృణాల్ ఆశలన్నీ ఆ సినిమా మీదే..!




బాలీవుడ్ లో రాణిస్తూ సీతారామం తో తెలుగు ఎంట్రీ ఇచ్చిన భామ మృణాల్ ఠాకూర్. ఆమె చేస్తున్న సినిమాల సంఖ్య తక్కువే అయినా ఇంపాక్ట్ మాత్రం బాగుంది.బాలీవుడ్ లో రాణిస్తూ సీతారామం తో తెలుగు ఎంట్రీ ఇచ్చిన భామ మృణాల్ ఠాకూర్. ఆమె చేస్తున్న సినిమాల సంఖ్య తక్కువే అయినా ఇంపాక్ట్ మాత్రం బాగుంది. తెలుగులో సీతారామం హిట్ కాగా నెక్స్ట్ వచ్చిన హాయ్ నాన్నతో కూడా సక్సెస్ అందుకుంది. ఐతే థర్డ్ మూవీగా చేసిన ది ఫ్యామిలీ స్టార్ మాత్రం నిరాశపరిచింది. ఆ సినిమా తర్వాత మృణాల్ నెక్స్ట్ ఛాన్స్ అందుకోవడానికి కాస్త టైం తీసుకుంది. మరి అవకాశాలు రాలేదా లేదా తనకు నచ్చిన కథలు రాలేదా అన్నది తెలియదు కానీ అమ్మడు ఏడాది దాకా టైం తీసుకుంది.ఐతే లేటెస్ట్ గా అడివి శేష్ హీరోగా వస్తున్న డెకాయిట్ ఛాన్స్ అందుకుంది మృణాల్ ఠాకూర్. డెకాయిట్ అంటూ ఒక లవ్ స్టోరీ విత్ యాక్షన్ మూవీతో రాబోతున్నారు. అడివి శేష్ చేస్తున్న ప్రతి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉంటుంది. ఓ పక్క గూఢచారి 2 సినిమా చేస్తూనే మరోపక్క డెకాయిట్ ని చేస్తున్నాడు అడివి శేష్. శేష్ తో మృణాల్ జత కడుతూ వస్తున్న డెకాయిట్ సినిమా నుంచి వచ్చిన టీజర్ అంచనాలను పెంచింది. ఐతే మృణాల్ చేతిలో ఉన్న ఏకైక తెలుగు సినిమా డెకాయిట్ మాత్రమే. అందుకే ఆ సినిమా మీదే తన ఆశలన్నీ పెట్టుకుంది అమ్మడు. డెకాయిట్ హిట్ పడితే మరికొన్ని అవకాశాలు వస్తాయి. ఐతే కథల ఎంపికలో మృణాల్ ఠాకూర్ కూడా తన ప్రత్యేకత చాటుతుంది. రెగ్యులర్ సినిమాల్లా కాకుండా హీరోయిన్ గా ఎంతోకొంత ఇంపాక్ట్ చూపించే కథలనే ఆమె సెలెక్ట్ చేసుకుంటుంది. ఫాల్కే బయోపిక్ హక్కులు ఎవరికి? తెలుగులో అయితే సీతారామం తో ఆమె క్రేజ్ పెరిగింది. ఐతే ఆ తర్వాత సినిమాలే ఆమె పాపులారిటీ కొనసాగించలేకపోయాయి. డెకాయిట్ సక్సెస్ అయితే మృణాల్ మళ్లీ టాలీవుడ్ లో వరుస సినిమాలు చేసే ఛాన్స్ ఉంటుంది. ఐతే తెలుగు సినిమాలు చేస్తున్నా కూడా బాలీవుడ్ లో కూడా ప్రాజెక్ట్ లు చేస్తుంది మృణాల్ ఠాకూర్. అమ్మడు చేస్తున్న సినిమాల మీద ఆడియన్స్ ఆసక్తిగా ఉంటున్నారు. తెలుగు, హిందీ భాషల్లో మృణాల్ కి మంచి ఫ్యాన్ బేస్ ఏర్పడింది. సో రాబోతున్న సినిమాలతో అమ్మడు మరింత క్రేజ్ ని ఏర్పరచుకోవాలని చూస్తుంది. మరి అది ఎంతవరకు సాధ్యమవుతుందో చూడాలి.

## నితిన్ తమ్ముడుతో ఆ ఫీట్ సాధిస్తాడా..?




లవర్ బోయ్ నితిన్ రాబిన్ హుడ్ తో సక్సెస్ కొడతాడని అనుకోగా అది కాస్త నిరాశపరిచింది. నెక్స్ట్ రాబోతున్న తమ్ముడు సినిమా మీద భారం పడింది. దిల్ రాజు బ్యానర్ లో వేణు శ్రీరామ్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా తమ్ముడు. సినిమాలో నిన్నటి తరం హీరోయిన్ లయ ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తుంది. నితిన్ సరసన సప్తమి గౌడ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా త్వరలో రిలీజ్ కాబోతుంది.టైటిల్ లోనే సినిమా కథ ఎలా ఉండబోతుందని తెలుస్తుండగా ఈసారి నితిన్ నుంచి రాబోతున్న ఈ యాక్షన్ మూవీ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు. నితిన్ తమ్ముడు సినిమాతో కెరీర్ లో మొదటిసారి 100 కోట్లు టార్గెట్ పెట్టుకున్నాడని తెలుస్తుంది. ఈమధ్య బడ్జెట్ తో సంబంధం లేకుండా ఆడియన్స్ కి నచ్చితే చాలు ఆ సినిమాను 100 కోట్ల క్లబ్ లో ఉండేలా చేస్తున్నారు ప్రేక్షకులు.నితిన్ తమ్ముడు సినిమాను ఆడియన్స్ కి రీచ్ అయ్యేలా ప్రమోషన్స్ ప్లానింగ్ కూడా చేయబోతున్నారట. నితిన్ ఈమధ్య అసలేమాత్రం ఫాం లో లేకపోయినా తమ్ముడు మాత్రం కచ్చితంగా టార్గెట్ రీచ్ అవుతుందని చెబుతున్నారు. సినిమాలో ఎమోషన్, యాక్షన్ ఆడియన్స్ కి కావాల్సినంత ఎంటర్టైన్మెంట్ కూడా ఉంటాయని అంటున్నారు. ఐతే త్వరలో సినిమా నుంచి టీజర్ రాబోతుందని తెలుస్తుంది. ఆ టీజర్ తోనే తమ్ముడు మీద ఒక హైప్ తీసుకురావాలని చూస్తున్నారు.నితిన్ తమ్ముడు సినిమా తర్వాత బలగం వేణుతో ఎల్లమ్మ మూవీ చేస్తున్నాడు. ఆ సినిమా కూడా సంథింగ్ స్పెషల్ గా రాబోతుంది. ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. తమ్ముడు సినిమా పూర్తి చేసి నితిన్ ఇక పూర్తిగా ఎల్లమ్మ కోసం టైం కేటాయించాలని చూస్తున్నాడు. తమ్ముడు తో హిట్ టాక్ ఎక్కాలని చూస్తున్న నితిన్ ఆ నెక్స్ట్ రాబోతున్న ఎల్లమ్మ తో కూడా భారీ హిట్ టార్గెట్ పెట్టుకున్నాడని తెలుస్తుంది. నితిన్ తమ్ముడు, ఎల్లమ్మ రెండు సినిమాలు కూడా దిల్ రాజు నిర్మాణంలోనే వస్తున్నాయి. దిల్ రాజు ఈ రెండు సినిమాల విషయంలో స్పెషల్ ప్లానింగ్ తో ఉన్నట్టు తెలుస్తుంది

## రానా నాయుడు సీజన్2 ట్రైలర్..

# మేకర్స్ జాగ్రత్త పడ్డట్టే ఉన్నారు




దగ్గుబాటి వెంకటేష్, రానా ప్రధాన పాత్రల్లో రూపొందిన వెబ్ సిరీస్ రానా నాయుడు ఎంత పెద్ద సక్సెస్ అయిందో తెలిసిందే. దగ్గుబాటి వెంకటేష్, రానా ప్రధాన పాత్రల్లో రూపొందిన వెబ్ సిరీస్ రానా నాయుడు ఎంత పెద్ద సక్సెస్ అయిందో తెలిసిందే. ఈ సిరీస్ లో బోల్డ్ కంటెంట్ ఎక్కువైందనే కామెంట్స్ వినిపించినా ఆడియన్స్ మాత్రం ఈ సిరీస్ ను విపరీతంగా ఆదరించారు. దీంతో రానా నాయుడు సిరీస్ కు సీక్వెల్ గా రానా నాయుడు సీజన్2 ను తెరకెక్కించి దాన్ని రిలీజ్ కు రెడీ చేశారు. రానా నాయుడు సీజన్2 మొదటి సీజన్ ను మరిపిస్తుందని, ఈసారి యాక్షన్, డ్రామా ఎక్కువగా ఉండనుందని ఇప్పటికే వెంకటేష్ వెల్లడించాడు. రానా నాయుడు సీజన్2 జూన్ 13 నుంచి నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సీజన్ అందుబాటులోకి రానుండగా రీసెంట్ గా నెట్‌ఫ్లిక్స్ రానా నాయుడు సీజన్2 ట్రైలర్ ను రిలీజ్ చేసింది. మొదటి పార్ట్ లో బోల్డ్ కంటెంట్ ఎక్కువగా ఉందని విమర్శలు వచ్చిన నేపథ్యంలో రానా నాయుడు2 లో దాన్ని కాస్త తగ్గించినట్టు అనిపిస్తుంది. అంతేకాదు, తొలి సీజన్ కు మించిన వినోదం, థ్రిల్ కూడా ఈ సీజన్ లో ఉండనున్నాయని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. నాగ నాయుడిగా వెంకటేష్ తన కుటుంబం కోసం ఎంత వరకైనా వెళ్లే వాడిగా అద్భుతమైన నటనను కనబరిచాడు. కరణ్ అన్షుమాన్, సుపర్ణ్ వర్మ, అభయ్ చోప్రా సంయుక్తంగా దర్శకత్వం వహించిన రానా నాయుడు సీజన్2 ను సుందర్ ఆరోన్, లోకోమోటివ్ గ్లోబల్ నిర్మించాయి. అర్జున్ రాంపాల్, సుర్వీన్ చావ్లా, కృతి కర్బంద, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినోమోరియా ఈ సిరీస్ లో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాలో వెంకటేష్ కు కొడుకుగా రానా కనిపించనున్నాడు. ట్రైలర్ చూస్తుంటే మొదటి సీజన్ లో చేసిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకుని ఈసారి టీమ్ కాస్త జాగ్రత్త పడినట్టు అనిపిస్తుంది.

## అఖండ 2' జార్జియా షెడ్యూల్ అప్‌డేట్




బాలకృష్ణ బ్యాక్ టు బ్యాక్ అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ సినిమాలతో పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్నాడు.

బాలకృష్ణ బ్యాక్ టు బ్యాక్ అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ సినిమాలతో పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్నాడు. ఇందులో కొన్ని సినిమాలు థియేట్రికల్ రిలీజ్‌లో కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయినా కూడా ఇతర బిజినెస్‌లు కలుపుకుని నిర్మాతలకు లాభాలు తెచ్చి పెట్టాయని, అంతే కాకుండా అభిమానులకు పూర్తి స్థాయి సంతృప్తిని అందించాయి అనడంలో సందేహం లేదు. అందుకే బాలకృష్ణ నుంచి సినిమా అనగానే అభిమానులు మరింత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ 'అఖండ 2' సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను దసరా కానుకగా విడుదల చేయబోతున్నారు.బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా ఇప్పటి వరకు వచ్చిన సింహా, లెజెండ్, అఖండ సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కనుక ఈ సినిమా సైతం మరో భారీ విజయాన్ని దక్కించుకోవడం ఖాయం అని, వీరి కాంబోకు డబుల్ హ్యాట్రిక్ దక్కడం ఖాయం అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. బాలకృష్ణ ఆ మధ్య ఏపీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా అఖండ 2 సినిమా ఆలస్యం అయింది. అంతే కాకుండా ఎమ్మెల్యేగా బిజీగా ఉండటం వల్ల బాలకృష్ణ షూటింగ్‌కు ఎక్కువ సమయం కేటాయించలేక పోయారు. అఖండ 2 సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. ప్రస్తుతం జార్జియా షెడ్యూల్ జరుగుతోంది. ఈనెల రెండో వారంలో అఖండ 2 సినిమాకు సంబంధించిన జార్జియా షెడ్యూల్ పూర్తి అవుతుంది. ఆ షెడ్యూల్‌తో సినిమా మెజార్టీ పార్ట్ షూటింగ్ పూర్తి అవుతుంది. బ్యాలన్స్ వర్క్‌ను ఇదే నెల చివరి వారంలో ప్రారంభించి హైదరాబాద్‌తో పాటు ఏపీలో కొన్ని చోట్ల షూటింగ్ చేస్తారు. దాంతో సినిమా మొత్తం పూర్తి అవుతుంది. చిత్ర యూనిట్ సభ్యుల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం జులై చివరి వరకు లేదా ఆగస్టు మొదటి వారంలో అఖండ 2 షూటింగ్‌కి గుమ్మడి కాయ కొట్టే అవకాశాలు ఉన్నాయి. సినిమా విడుదలను సెప్టెంబర్‌లో ప్లాన్ చేశారు కనుక రిలీజ్ విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉండక పోవచ్చు. అఖండ 2 సినిమా షూటింగ్ పూర్తి అయిన వెంటనే విడుదల చేయబోతున్నారు. దసరా కానుకగా అఖండ 2 సినిమాను విడుదల చేయాలని బోయపాటి ప్రయత్నాలు చేస్తున్నాడు. చాలా నెలల క్రితమే సెప్టెంబర్ డేట్‌ను అఖండ 2 కి ఫిక్స్ చేశారు. కనుక మరే సినిమా పోటీ వచ్చినా అఖండ 2 రిలీజ్ అవుతుంది కనుక తగ్గాల్సిందే అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అయితే ఇటీవల పవన్ కళ్యాణ్ ఓజీ సినిమాను సైతం సెప్టెంబర్‌లోనే విడుదల చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు వార్తలు వచ్చాయి. కనుక అఖండ 2, ఓజీ సినిమాల రిలీజ్ విషయంలో మేకర్స్ చర్చించే అవకాశాలు ఉన్నాయి. రెండు సినిమాలకు కనీసం వారం గ్యాప్‌తో విడుదల చేసే విధంగా ప్లాన్ చేసే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే రెండు సినిమాలకు ఇబ్బంది ఉండదు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## కన్నప్ప ఫ్యూచర్ ప్లాన్స్ కూడా గట్టిగానే..



ఇక కన్నప్ప సినిమా టీజట్ లాంచ్, అమెరికాలో రోడ్‌షోలతో హైప్‌ను సృష్టించింది. 'కన్నప్ప' టీమ్ ప్రమోషన్స్‌లో ఎంతో వేగంగా దూసుకెళ్తోంది. విష్ణు మంచు నటిస్తున్న 'కన్నప్ప' సినిమా మంచి హైప్ క్రియేట్ చేసే ప్రయత్నం చేస్తోంది. ఈ పాన్-ఇండియా చిత్రం భక్త కన్నప్ప జీవిత కథ ఆధారంగా ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్షన్‌లో, మోహన్ బాబు నిర్మాణంలో రూపొందుతోంది.

సినిమాలో విష్ణు మంచు ప్రధాన పాత్రలో నటిస్తుండగా, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. స్టీఫెన్ దేవస్సీ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం జూన్ 27న విడుదలకు సిద్ధమవుతోంది. ఇక కన్నప్ప సినిమా టీజట్ లాంచ్, అమెరికాలో రోడ్‌షోలతో హైప్‌ను సృష్టించింది. 'కన్నప్ప' టీమ్ ప్రమోషన్స్‌లో ఎంతో వేగంగా దూసుకెళ్తోంది. భారీ స్కేల్‌లో షూటింగ్‌ను న్యూజిలాండ్, హైదరాబాద్‌లో చిత్రీకరించిన విషయం తెలిసిందే. అక్షయ్ కుమార్ శివుడిగా, మోహన్‌లాల్ కిరాటగా, ప్రభాస్ రుద్రగా నటిస్తున్న ఈ సినిమా, భక్త కన్నప్ప శివుని పట్ల అచంచలమైన భక్తిని, త్యాగాన్ని చూపించనుంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌లు, పోస్టర్‌లు అభిమానులను ఆకర్షించాయి, ఈ సినిమా విజువల్ గ్రాండియర్‌ను వాగ్దానం చేస్తున్నాయి. ఇక 'కన్నప్ప' ప్రమోషన్స్‌లో భాగంగా ఇండోర్‌లో భారీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. అలాగే అక్షయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.